TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

అరిస్తే
గెలిచినట్టు కాదు
మౌనంగా ఉంటే
ఓడినట్టు కాదు
సమయానికి తగ్గట్టుగా
ఉండడమే
మనిషి గొప్ప లక్షణం

మల్కాజిగిరి | సంపుటి : 01 సంచిక : 17 | బుధవారం, ఫిబ్రవరి 18, 2026 , | పేజీలు - 08 | వెల : 4/-

## ఈ నెల 23న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం..

# వాటిపైనే చర్చ

హైదరాబాద్ :ఈ నెల 23న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్య క్షతన ఫిబ్ర వరి 23న మధ్యాహ్నం 3 గంటలకు ఈ భేటీ జర గనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ సమా వేశా లు, రైతు భరోసాపై చర్చించే అవ కాశం ఉంది. అలాగే జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలు స్తోంది. వీటితోపాటు శాఖలవారీగా బడ్జెట్ కేటా యింపులు, కొత్త పథకాల అమలుపై నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు తెలు స్తోంది.సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఫిబ్రవరి 23న మధ్యా హ్నం 3 గంటలకు సచివాలయంలో



రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమా వేశంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వ హణ, నిధుల కేటాయింపులు, కొత్త పథకాల అమలుపై చర్చి ంచి కీలక నిర్ణయాలు తీసుకో నుంది. 202 6-27 వార్షిక బడ్జెట్ తుది దశకు చేరిన నేప థ్యంలో ఈ మంత్రివర్గ సమావేశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఈ మంత్రివర్గ సమా వేశంలో బడ్జెట్ సమావేశాల షెడ్యూల్ ను ఖరారు చేయ నున్నారు. తాజా సమాచారం ప్రకారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 26 నుంచి ప్రార ంభం కానున్నట్లు తెలుస్తోంది. ఇక దాదాపు 10 నుంచి 15 రోజుల భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఫ్రాన్స్ సహకారంతో ఎవరెస్ట్ హైట్స్‌కు వెళ్లే

# హెలికాప్టర్ల తయారీ..



ముంబై: భారత్‌కు ప్రత్యేక భాగస్వామిగా ఫ్రాన్స్‌ను ప్రధాన నరేంద్ర మోదీ అభివర్ణి ంచారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మెక్రాన్ కలిసి కర్ణాటకలోని వేమగల్‌లో ఎయిర్‌బస్ హెచ్-125 హెలికాప్టర్ల త యారీ అసెంబ్లీ లైన్‌ను ప్రధానమంత్రి వర్చు వల్ తరహాలో ప్రారంభించారు. ఫ్రాన్స్ సహకారంతో ఎవరెస్ట్ ఎత్తు వెళ్లగలిగే హెలి కాప్టర్లను ఇండియాలోనే తయారు చేస్తామని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ముంబైలోని లోక్‌భవన్‌లో ఇరువురు నేతలు సమావేశ ద్వైపాక్షిక అం శాల పై చర్చించారు. అనంతరం సంయుక్తంగా మీడియా సమావేశంలో మాట్లాడారు.ఇరుదేశాల మధ్య భాగస్వామ్యాన్ని ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం దిశగా బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాయని, రెండుదేశాల మధ్య మైత్రీ సంబంధాలకు ఎల్లలు లేవని మోదీ అన్నారు. లోతైన సముద్రాల నుంచి ఎత్తైన ఎవరెస్ట్ వరకూ తమ భాగస్వామ్యం కొనసాగుతుందన్నారు. రఫేల్ జెట్‌ల నుంచి ఎవరెస్టంత ఎత్తు వెళ్లగలిగే హైలికాప్టర్లను ఫ్రాన్స్ సహకారంతో భారత్‌లోనే తయారు చేయనున్నామని, ప్రపంచ దేశాలకు ఇక్కడి నుంచే ఎగుమతి చేస్తామని చెప్పారు. ఇవాళ్టి కల్లోలిత ప్రపంచంలో అంతర్జాతీయ సుస్థిరతను సాధించే భాగస్వామ్యం ఇదని అన్నారు.

## హైదరాబాద్‌ను లైఫ్ సైన్సెస్, ఫార్మా హబ్‌గా మార్చడమే లక్ష్యం

: మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, ఫిబ్రవరి 17: బయో ఆసియా 2026 సదస్సులో పారిశ్రామికవేత్తలు, పరిశోధనా సంస్థల ప్రతినిధులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మంగ ళవారం మీడి యా తో మాట్లాడుతూ.. టెక్నాలజీ ద్వారా బౌ గోళిక, ఆర్థిక, రాజకీయ మార్పులకు అను గుణంగా సదస్సు విజన్‌ను రూపొ ందించారన్నారు. లైఫ్ సైన్సెస్ కంపెనీలు.. ఏఐ టెక్నాలజీని వినియోగించుకుని ముందుకు వెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. హెల్త్ కేర్ సేవలను ప్రజలకు అందుబాటులో, అఫర్డబుల్‌గా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాలన్నదే తెలంగాణ లైఫ్ సైన్సెస్ పాలసీ టార్గెట్ అని అన్నారు.రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి ప్రకటి ంచారు. కొందరు పెట్టుబడులు రాకుండా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రెండు దశా బ్దాలుగా తెలంగాణలో సేవలు అందిస్తున్న నోవార్టిస్ కంపెనీని ముఖ్యమంత్రి అభిన ందించారన్నారు. ఫ్రాన్స్‌కు చెందిన గ్లోబల్ హెల్త్ కేర్ కంపెనీ రాజూవశ్రీశ్రీఖ పెట్టుబడులతో ముందుకు వచ్చిందని అన్నారు. అమెరికాకు చెందిన కంపెనీ 300 కోట్ల రూపాయల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుందని వివరించారు. 1000 కోట్ల పెట్టుబడులతో సహా అనేక కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయని వివరించారు.

## తెలంగాణ మాజీ సీఎంకు ఏపీ సీఎం,

# డిప్యూటీ సీఎం విషెస్

హైదరాబాద్ :ఆయన నోరు విప్పితే అక్షరాలు తూటాలై పేలుతాయి.. ఆయన మాట్లాడితే సాహిత్యం పరవళ్లు తొక్కు తుంది. ముళ్ళ కంచెలను దాటే మేధస్సు.. శత్రువును సైతం మెప్పించే రాజనీతిజ్ఞత ఆయన సొంతం! చరిత్రను చదివేవాళ్లు కొందరైతే.. చరిత్రను తిరగరా సేవాళ్లు మరికొందరు.. కానీ, ఒక చరిత్రను సృష్టించి.. ఆ చరిత్రకే చిరునామాగా మారిన ఏకైక నాయకుడు కేసీఆర్! తెలం గాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం నేడు. ఈ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మాజీ సీఎం జగన్..కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారుఏపీ మాజీ సీఎం జగన్,కేసీఆర్ మధ్య బంధం అనిర్వచనీయమని రాజకీయ వర్గాల్లో.. ఇరు పార్టీల శ్రేణుల్లో టాక్. పరిస్థితులు బట్టి ఇరువురు నేతలు కూడా ఒకరికి ఒకరు ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ అండగా నిలుస్తారు. గత డిసెంబర్ 21న జగన్ పుట్టిన రోజు నాడు తాడేపల్లిలో బీఆర్ఎస్ నేతలు జగన్ కు బర్త్ డే విషెస్ చెప్తూ ఏర్పాటు చేసిన కట్ ఔట్ ఎంత వైరల్ అయిందో అందరికి



తెలుసు. నేడు కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా వైసీపీ శ్రేణులు కూడా అదే స్థాయిలో శుభాకాంక్షలు తెలియజేస్తున్నారుఈ క్రమంలోనే కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా వైసీపీ అధినేత జగన్ తన విషెస్ తెలియజేశారు. "తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారికి హృదయపూర్వక జన్మ దిన శుభాకాం క్షలు. మీకు ఆరోగ్యం, ఆనందం, శాంతి మరియు దీర్ఘాయుష్షు కలగాలని హృదయపూర్వకంగా కోరుకు ంటు న్నాము." అని పోస్ట్ చేశారు.ఏపీ సీఎం చంద్రబాబు కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారికి హృదయపూర్వక జన్మ దిన శుభాకా ంక్షలు. ఆయనకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కలగాలని మన స్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను." అని పోస్ట్ చేశారుఇక ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా కేసీఆర్ కు బర్త్ డే విషెస్ చెప్పారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత శ్రీ కే చంద్రశేఖర రావు గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. సుదీర్ఘ కాలంగా ప్రజా జీవితంలో ఉన్న నాయ కుడాయన. మరింత సేవ చేసే శక్తిని, సంపూర్ణ ఆయు రారో గ్యాలను, సుఖ సంతోషాలను శ్రీ కేసీఆర్ గారికి అందిచాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను అని పత్రికా చేశారు

## సోనియాజీ సోనాదో.. ప్రియాంకాజీ స్కూటీదో..

# మహిళలకు రూ.2500 ఇవ్వండి

బేగంపేట :తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో బేగంపేటలోని ప్రజా భవన్ వద్ద నేడు మెరుపు ఆందోళన నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కవిత ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మహిళలు, వృద్ధులు, వికలా ంగులతో పాటు పలువురు ఈ ఆందో ళనలో పాల్గొన్నారు.ప్రజా భవన్ ముందు ఆ హామీల కోసం కవిత ధర్నాసోనియా గాంధీ సోనా దీజియే , ప్రియాంక గాంధీ స్కూటీ దీజియే, మహి ళలకు నెలకు రూ. 2,500ఇవ్వండి అంటూ ఆందోళన చేశారు. అలాగే పింఛన్‌లను పెంచ లని నినాదాలు చేశారు. అనంతరం, కవిత తన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్యకు సమర్పించారు.ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజావాణికి వచ్చిన తమ




విద్యార్థులు, మహిళలను పోలీసులు తప్పుగా అరెస్ట్ చేసి, దురుసుగా ప్రవర్తించారని కవిత తీవ్రంగా ఖండించారు.ఇలా చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం: కవితరోజా ప్రజావాణిలో ఉంటా నన్న సీఎం మాట నిలబెట్టుకోలేదని, ఒక్కసారి మాత్రమే హాజరయ్యారని విమర్శించారు. తమ వారిని అరెస్టు చేస్తున్నారంటేనే వచ్చానని ఆమె తెలిపారు.వినతి పత్రాలు ఇచ్చేందుకు ఆధార్ కార్డులు, దరఖాస్తు ఫామ్‌లతో శాంతియుతంగా వచ్చామని, పోలీసులతో నియంత్రించే చర్యలు చేపడితే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమి స్తామని ప్రభుత్వాన్ని కవిత హెచ్చరిం చారు .పూర్తి స్థాయి బడ్జెట్ లో హామీలు నెరవే ర్చవలసి ందేరా నున్న ఫిబ్రవరి 26న ప్రవేశపెట్టే పూర్తిస్థాయి బడ్జెట్‌లో మహిళలకు ఇచ్చిన హామీ లైన రూ.2, 500, స్కూటీలు, తులం బంగారం కోసం నిధులు కేటాయించాలని కవిత డిమాండ్‌చేశారు.

## శివునికి గంజాయి ప్రసాదం..

### రంగంలోకి సీపీ సజ్జనార్



హైదరాబాద్, ఫిబ్రవరి 17: శివరాత్రి పర్వదినం వేళ గంజాయి బ్యాచ్ రెచ్చిపో యింది. దేవాలయం వద్ద శివునికి గం జాయిని ప్రసాదంగా సమర్పిం చబో యారు కొందరు ప్రబుద్ధులు. అంతేకాదు.. దీనిని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో కాస్తా వైర ల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. సదరు వ్యక్తుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయాన్ని నేరుగా హైదరా బాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కి దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై సీరియస్‌గా స్పందించిన సీపీ సజ్జనార్.. వీడియోలోని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసు సిబ్బందిని ఆదేశించారు. సీపీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు.. సదరు గంజాయి బ్యాచ్‌ను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని శంషాబాద్ ధర్మగిరి దేవాలయం వద్ద మహా శివునికి గంజాయిని ప్రసాదంగా పెడుతు న్నామ ంటూ కొందరు యువకులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దేవుడికి అందరూ కొబ్బరికాయ కొడితే.. తాము ప్రత్యేకంగా గంజాయి పెడుతున్నామంటూ వీడియోలో వివరి ంచారు. దీనిని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు.. నగర సీపీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలతో వీడియోను గుర్తించారు.

## మహాపరాధం-కల్తీ గాళ్లను వదలొద్దు

# సీఎంకు మఠాధిపతి లేఖ



అమరావతి :ఏపీలో తిరుమల లడ్డూ నెయ్యి కల్తీపై సిట్ నివేదిక నేపథ్యంలో మఠాధి పతులు, స్వామీ జీలు రగిలిపోతున్నారు. పవిత్రమైన శ్రీవారి లడ్డూను కల్తీ చేసిన నిం దితుల్ని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరుకుంటున్నారు. దీనిపై ఇప్పటికే రాజకీ యంగా రగడ జరు గుతున్నా ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో వెనక్కి తగ్గొద్దంటూ వారు సీఎం చంద్ర బాబు ను కోరుతున్నారు. ఈ మేరకు తాజాగా రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబు ధేంద్ర స్వామి సీఎంకు లేఖ రాశారు.శ్రీవారి ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై స్పందించిన శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సుభుదేంద్ర తీర్థ శ్రీపాద.. జరుగుతున్న పరిణామాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినేలా గతంలో క్షమించరాని నేరం చేశారని ఆయన తెలిపారు. కల్తీ నెయ్యి సరఫరా చేసి మహా పాపానికి ఒడిగట్టిన వారిని చట్ట ప్రకారం శిక్షించాలంటూ ముఖ్య మంత్రి చంద్రబాబుకు లేఖ రాశారు. తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి సమర్పించే లడ్డు ప్రసాదంలో గతంలో కల్తీ పదార్థాలు ఉపయోగించారని తెలిసి తీవ్ర ఆవేదనకు గురయ్యానని స్వామి లేఖలో తెలిపారు.కోట్లాదిమంది హిందువులు అత్యంత పవిత్రంగా భావించే ప్రసాదాన్ని అపవిత్రం చేయడం క్షమించరాని అపరాధమన్నారు. మహా నైవేద్యాన్ని అపవిత్రం చేయడం అత్యంత పాపభూయిష్టమైన చర్య అన్నారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కేంద్రంగా ఉన్న మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులుగా, ఈ హేయమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణా ప్రజలకు అదిరిపోయే శుభవార్త..

# రూ.564 కోట్ల నిధులు విడుదల

న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది.. తెలంగాణలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద నిధులు విడుదల చేయడానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాదాపు 564 కోట్ల రూపాయల మొత్తాన్ని మంజూరు చేయడానికి కేంద్రం పచ్చ జెండా ఊపడంతో రాష్ట్రంలో సొంతింటి కలను సాకారం చేసుకోవాలనుకునే ఎంతోమంది లబ్ధిదా రులకు ఇది శుభవార్త గా మారింది.నిధుల విడు దల ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మా ణాలలో వేగంగతంలో నిధుల కొరత వల్ల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపో యాయి. ఇక ఆ నిర్మాణాలను తిరిగి ప్రారం భించడానికి కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతగానో దోహదం చేస్తుంది. ఈ నిధుల విడు దల ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మా ణాన్ని వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందిం చడా నికి రాష్ట్ర ప్రభుత్వానికి వీలు కలుగు తుంది. తాజాగా 564 కోట్ల



రూపాయల విడుదలతెలంగాణ ప్రభుత్వ అధికారులు ఈ నిధుల కోసం ఇటీవల ఢిల్లీ కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ అధికారులను కలిసి, పెండింగ్లో ఉన్న నిధులను త్వరితగతిన విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు ఇక తెలంగాణ అధికారుల విజ్ఞప్తి తో సాను కూలంగా స్పందించిన కేంద్రం త్వర లోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట మేరకు తాజాగా 564 కోట్ల రూపాయలను విడుదల చేసింది. నిధుల కొరత కారణంగా నిలిచిపోయిన ఇండ్లు మొత్తం తెలంగాణ రాష్ట్రంలో 1.45 లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మిం చడానికి ప్రణాళికను రూపొందించగా, ఇప్పటివరకు 60 వేల ఇళ్ళను పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అదనంగా సు మారు 30 వేల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయ గా అవి పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. మిగిలిన ఇళ్ళు నిర్మాణ దశలోనే ఉండి నిధుల కొరత కార ణంగా నిలిచిపోయాయి.ఇప్పుడు కేంద్రం నిధులను విడుదల చేయడంతో ఈ ఆగిపోయిన నిర్మా ణాలను పూర్తి చేసి సొంత ఇల్లు, అర్హులైన అందించనుంది.

# ఒకే నినాదం మా అక్కా సీతక్క

**- రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు.**



**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**
తాడ్వాయి మండలంఊరట్టం గ్రామానికి చెందిన శ్రీమతి బొబ్బిలి లక్ష్మీ మరణించగా నేడు నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని లక్ష్మీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందిఈ సందర్భంగా లక్ష్మీ భర్తయగు బొబ్బిలి పాపయ్య మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగిందిఈ సందర్భంగా సారలమ్మ తల్లి పుజారి, ఉప సర్పంచ్ కాక రంజిత్ మరియు సీతక్క అభిమాని, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గొంది సరిత ఇరువురు వారి కుటుంబానికి 5,000రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారుఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చర్ప రవీందర్ చర్ప చంద్రశేఖర్ బోదెబోయిన సమ్మయ్య తదితరులు పాల్గొని వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు

# మేడారంలో ఎప్పటికి వచ్చేపోయే భక్తుల కొరకు పెర్మనెంట్ టాయిలెట్స్ నిర్మించాలీ

**- మేడారం జాతరకు వచ్చిన ఆడవాళ్లుకు టాయిలెట్స్ లేక బైటికి చేపోలేక మగవాళ్ళు ఆడవాళ్లు చాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నారు**

**నేషనల్ హ్యూమన్ రైట్స్ ఉమేన్ చైల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులుగొంది లక్ష్మణమూర్తి**



**ములుగు జిల్లా ప్రతినిధి నమస్తే భారత్**మేడారం జాతరకు కొన్ని కోట్లు ఖర్చు పెట్టారు ప్రజల సొమ్ము ప్రజలకు దక్కక పై ప్రజలకు ఉపయోగపడే పనులు కార్యక్రమాలుఇప్పుడు జరిగిన జాతరకు వచ్చిన భక్తులకు చాలా ఇబ్బందులు పడ్డారు నాల్లాలు చేతి పంపులు లేక గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్లు జాతరలో షోయింగ్ చేశారు తప్ప ఏమి ఫలితం లేదు చేతి పంపులు కూడా ప్రజలకు ఉపయోగపడలేదు మేడారం గ్రామ పంచాయతీలో గాని ఊరట్టం గ్రామ పంచాయతీలో గాని నార్లపూరం గ్రామ పంచాయతీలో గాని నీళ్లు లేక భక్తులు ఇబ్బందులు పడ్డారు ఇక నుండి భక్తులపై కనికరం చూపించండి ప్రభుత్వాన్ని కోరుతున్నాం మేడారంపై శ్రద్ధ పెట్టి చొరవ తీసుకోగలరు మంత్రి సీతక్కను కోరుకుంటూన్నాను మేడారం చుట్టూ ఉన్న గ్రామ ప్రజలు జాతరకు వచ్చే భక్తులు కోరుకుంటూన్నారు

# ప్రభుత్వం ప్రజాభీష్టాన్ని గౌరవించాలి

**- పార్టీలో పదవులు ఉన్న కులానికి .అధిక ప్రాధాన్యత ఇవ్వడం మాని వేయాలి**



**ములుగు జిల్లా(ప్రతినిధి నమస్తే భారత్**ములుగు మున్సిపాలిటీలో పోటీచేసినవారిలో ఒకే కులానికి ప్రాధాన్యత ఇవ్వకుండా .సామాజిక న్యాయం పాటించాలి ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలి . ప్రభుత్వం కొన్ని కులాల పై వివక్ష త వీడాలి మొన్న గెలిచిన కులాలలో స్వాతంత్ర సమర యోధుల కుటుంబాలు కూడా ఉన్నాయి మొదటినుండి వారు కాంగ్రెస్ ను నమ్ముకొని ఉన్నారు వారికి ఈ ప్రభుత్వం లో ఎలాంటి నామినేటెడ్ పదవులు లేవని గుర్తించండి అని దేవా నాయక్ ప్రభుత్వానికి సూచించారు

# కేటీఆర్ సేన భద్రాద్రి జిల్లా ఇంచార్జ్ గా విజయ్



**నమస్తే భారత్:టేకులపల్లి,ఫిబ్రవరి 17** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేటీఆర్ సేన జిల్లా ఇంచార్జ్ గా టేకులపల్లి మండలం కొత్తతండా పీ పంచాయతీకి చెందిన జాటోత్ విజయ్ కుమార్ మంగళవారం ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ తనకు జిల్లా ఇంచార్జ్ బాధ్యతలు ఇచ్చినందుకు దన్యవాదలు తెలిపారు.రానున్న రోజున్న బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని,మూడేళ్ళలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పార్టీకిని గ్రామాల్లో బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తాం మంత్రీ సీతక్క

**- ములుగు మున్సిపల్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన చింతనిప్పుల చంద్రకళని భిక్షపతిని సన్మానించిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**





**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**
ములుగు జిల్లా కేంద్రంలోని ఙూ= ఫంక్షన్ హాల్లో జరిగిన ముఖ్య నాయకుల సమావేషానికి హాజరైన మంత్రి వర్యులు సీతక్కఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూమున్సిపల్ ఎన్నికల్లో వార్డు సభ్యులను గెలిపించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు , కార్యకర్తలకు ధన్యవాదాలు అని తెలిపారు. , కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ పార్టీకి కట్టుబడి ఉన్న వారికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని , బాధ్యతగా పని చేసిన వారికి అవకాశాలు తప్పకుండా వస్తాయని అన్నారు. , రానున్న ఎంపీటీసీ , జెడ్పీటీసీ ఎన్నికలకు నాయకులు , కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోరారుములుగు మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ప్రమాశ్వీకరం చేసిన చింతనిప్పుల చంద్రకళని భిక్షపతిని శాలువాతో సత్కరించి సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అరెమ్ లచ్చు పటేల్ , సహకార సంఘం మాజీ చైర్మన్ పులి సంపత్ గౌడ్ , మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర రావు , వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ర కోల తిరుపతి , మాజీ సర్పంచులు ఇర్ప సునీల్ దొర , మంకీడి నరసింహ స్వామి , సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండీ ముజఫర్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోడి సతీష్ కుమార్ , సర్పంచులు తోలెం కృష్ణ , గడ్డం భూషణం , సూరకంటి గోవర్ధన్ , మాజీ సర్పంచ్ బెజ్జూరి శ్రీనివాస్ , ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరీల వెంకన్న , మండల నాయకులు దయా వెంకన్న , ఆలేటి జైపాల్ రెడ్డి , ఊరట్టం ఉపసర్పంచ్ కాక రంజిత్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు , ఎస్సీ సెల్ నాయకులు లంజపెల్లి నర్సయ్య , ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు పురుషోత్తం నారాయణ , బీసీ సెల్ మండల అధ్యక్షులు యాషాడపు మల్లయ్య , జిల్లా కార్యదర్శి తండాల శ్రీను , మడకం శోభన్ , యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దూబాసి సుధాకర్ , శనిగరపు చిరంజీవి , గ్రామ అధ్యక్షులు పాక రాజేందర్ , ఆలకుంట కృష్ణ , గండికోట సాగర్ , నూనావత్ శ్రీను , సోషల్ మీడియా ఇంచార్జీలు గజ్జల రాజశేఖర్ , జాలిగపు జంపన్న , తదితరులు పాల్గొన్నారు

# జి. ఓ నెం 3ని పునరుద్దరించాలి, ఏజెన్సీ డి ఎస్ సి ప్రకటించాలి

**- నేషనల్ హ్యూమన్ రైట్స్ ఉమెన్ చైల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిల్**
**- ములుగు జిల్లా అధ్యక్షులు గొంది లక్ష్మణమూర్తి**



**ములుగు జిల్లా (ప్రతినిధి) నమస్తే భారత్**
ఏజెన్సీ స్పెషల్ డి ఎస్ సిని ప్రకటించాలని దానికి అడ్డుగా ఉన్న జి ఓ నెం3 ని రివైవ్ చేయాలనీ నేషనల్ హ్యూమన్ రైట్స్ ఉమెన్ చైల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు గొంది లక్ష్మణమూర్తి అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో టీచర్ల అబ్సెంటిజం తగ్గించి ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి గిరిజన విద్యా స్థాయిని పెంచడమే పరమావధిగా ఏర్పడిన జి ఓ నెం. 3 ని రద్దు చేసి బిజెపి ప్రభుత్వం ఆదివాసీ యువత అభివృద్ధికి అడ్డుకట్ట వేసిందని ఆదివాసీ నిరుద్యోగులకు ఇదొక శాపమని అన్నారు. అలాగే బి ఆర్ ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడా జి ఓ నెం3 ని రివైవ్ చేసేలా ప్రయత్నించలేదని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు 2012 తరువాత ఏజెన్సీ డి ఎస్ సి అనే మాటనే ప్రభుత్వాలు మరిచడం ఆదివాసీ గిరిజనుల పట్ల కపట ప్రేమకు నిదర్శనం అని అన్నారు. ఐటీడీఏలు కూడా స్వతంత్రం పని విధానాన్ని మరిచి ప్రజా ప్రతినిధుల అడుగుజాడల్లో నడవడం అవివేకమని ఇదే ఆదివాసీ యువత ఎదుగుదలకు ఆటంకమని ఆయన అన్నారు. ఇకనైనా ఐటీడీఏ పాలక మండలి ఏజెన్సీ డి ఎస్ సి పట్ల చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏ రంగంలోనైనా ఆదివాసులకు ఇతరులకు వ్యత్యాసంలో చాలా తేడా ఉంటుందని ఆ వ్యత్యాసాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరువకూడదని అన్నారు. ఏ కారణంతో జి ఓ నెం3 రద్దు చేశారో అది అసంబంద్ధమైనదని జి ఓ నెం3 ని తిరిగి పొందడానికి ఆదివాసిలు పూర్తిగా అర్హులని ఈ అంశాన్ని పాలకులు మరవడం సిగ్గుచేటని అన్నారు. ప్రస్తుత మంత్రిగా ఉన్న ములుగు ఎమ్మెల్యే సీతక్క దీనిపై దృష్టి కేంద్రకరించి జి ఓ నెం3 రివైవ్ చేయించడం కోసం ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా కేద్రంపై ఒత్తిడి చేసేలా కృషి చేయాలనీ ఈ సందర్భంగా ఆయన కోరారు. ఏజెన్సీ డి ఎస్ సి ప్రకటన వెలువడకుంటే వేలాది మంది నిరుద్యోగుల నినాదాలతో ㅈఙూ లు దద్దరిల్లుతాయని ఏటూరునాగరం, భద్రాచలం, ఊట్నూర్ ఐటీడీఏల ముందు నేషనల్ హ్యూమన్ రైట్స్ ఉమెన్ చైల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు గొంది లక్ష్మణమూర్తి హెచ్చరించారు.

# అక్షర చైతన్య కేతనం టేకులపల్లిలో వెయ్యి గొంతుకల విజ్ఞాన నినాదం!








**నమస్తే భారత్:టేకులపల్లి,ఫిబ్రవరి17**
ఘనంగా'పుస్తక ప్రియుల పాదయాత్ర'..పుస్తకమే ఆయుధమని చాటిన అక్షర సైన్యం."నేటి పాఠకుడే.. రేపటి నాయకుడు." అక్షరం వెలుగును పంచినా,ఆయుధమై రక్షించినా అది కేవలం పుస్తకం ద్వారానే సాధ్యమని టేకులపల్లి శాఖా గ్రంథాలయం మరోసారి నిరూపించింది.మండల కేంద్రంలో పుస్తక పఠనంపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన "పుస్తక ప్రియుల పాదయాత్ర" ఒక అక్షర యజ్ఞంలా సాగింది.సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఏకమై,టేకులపల్లి పురవీధుల్లో జ్ఞాన గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో గ్రంథాలయాల ప్రాముఖ్యతపై వక్తలు చారిత్రాత్మక విశ్లేషణ చేశారు.భారతదేశం ప్రాచీన కాలంలోనే నలంద,తక్షశిల,విక్రమశిల వంటి విశ్వవిద్యాలయాల ద్వారా ప్రపంచానికి విజ్ఞానభిక్ష పెట్టిందని,వేల ఏళ్ల నాటి తాళపత్ర గ్రంథాలే నేటి ఆధునిక విజ్ఞానానికి పునాదులని గుర్తుచేశారు.ఆ వారసత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని ఉద్ఘాటించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ పసుపులేటి వీరబాబు జెండా ఊపి ఈ భారీ ర్యాలీని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ' 'పుస్తకం అనేది గత కాలపు మేధావుల ఆలోచనలను భవిష్యత్తు తరాలకు అందించే నిధి.స్మార్ట్ ఫోన్ల యుగంలో విద్యార్థులు పుస్తకానికి దూరం కావడం ఆందోళనకరం.ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని ఒక 'జ్ఞాన దేవాలయం'లా భావించాలి.మండలంలోని మేధావులు,పాత్రికేయులు, అధికారులు ప్రతి ఒక్కరూ గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకొని,టేకులపల్లిని ఒక విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దాలి."ప్రముఖ పుస్తక ప్రేమికులు శ్రీ చాగంటి కృష్ణమూర్తి మాట్లాడుతూ..తనకు గ్రంథాలయంతో ఉన్న అర్ధ శతాబ్దపు (50 ఏళ్ల) సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు."చదివే అలవాటే నన్ను నేడు మీ ముందు నిలబెట్టింది.పుస్తకం మిమ్మల్ని ఎప్పుడూ ఒంటరిని చేయదు"అని ఆయన విద్యార్థులకు హితవు పలికారు. కదంతొక్కిన అక్షర సైన్యం-పాల్గొన్న వెయ్యి మంది విద్యార్థుల నినాదాలతో టేకులపల్లి ప్రధాన రహదారులు మారుమోగాయి.ఈ కార్యక్రమంలో విద్యారంగ నిపుణులు మరియు గ్రంథాలయ బాధ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆర్.నాగన్న గ్రంథ పాలకుడు ఈ బృహత్ కార్యక్రమాన్ని విజయవంతంగా సమన్వయం చేశారు.శ్రీ బ్రహ్మాచారి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.శ్రీ మోహన్ గ్రంథాలయ ఆవశ్యకతను వివరించారు. బసవమ్మ(ప్రభుత్వ జూనియర్ కాలేజీ)మరియు శ్రీ బాబురావు గ్రంథ పాలకుడు విద్యా వికాసంలో పుస్తకాల పాత్రను కొనియాడారు.శ్రీ శంకర్ సార్ (లెక్చరర్),టేకులపల్లి 4వార్డు నెంబర్ జాటోత్ కిరణ్, పీవైఎల్ నాయకులు నోముల భానుచందర్, సీపీఐ మండల కార్యదర్శి గుగులోత్ రాంచందర్,మాంటిసోరి పాఠశాల యాజమాన్యం మరియు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.పుస్తక పఠనం అనే గొప్ప సంస్కృతిని కాపాడుకోవడానికి,ఈ పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి,విద్యాసంస్థలకు,ప్రజలకు మరియు ముఖ్యంగా ర్యాలీలో పాల్గొన్న వెయ్యి మంది విద్యార్థులకు మీడియా మిత్రులకు,పత్రిక విలేకరులకు గ్రంథాలయ కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడమైనది.

# బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం

**- తహాశీల్దార్ ఎన్ . రమేష్**




**ఖానాపురం ఫిబ్రవరి17 (నమస్తే భారత్ ) :**
బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం, బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వరంగల్ జిల్లా ఖానాపురం మండల తహాశీల్ధార్ నంగునూరి రమేష్ అన్నారు. మహిళ శిశు సంక్షేమ శాఖ, షేర్ ఎన్ జీఓ సంయుక్త అద్వర్యంలో ఏర్పాటు చేసిన బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన ప్రచార రథాన్ని తహాశీల్ధార్ రమేష్ ఎంపీడీఓ అద్వైత జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు (18 ఏళ్లలోపు) పిల్లల హక్కులను కాలరాస్తూ, వారి శారీరక, మానసిక వికాసాన్ని దెబ్బతీస్తాయన్నారు. ఇవి చిన్న వయసులోనే గర్భధారణ, మాతృ/శిశు మరణాలు, విద్యకు ఆటంకం, పేదరికం, మరియు గృహ హింస వంటి తీవ్రమైన నష్టాలకు దారితీస్తాయి. ఇది చట్టరీత్యా నేరం , 2 ఏళ్ల వరకు కఠిన కారాగార శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు.బాల్య వివాహాల వల్ల కలిగే టీనేజ్ గర్భధారణ వల్ల తల్లీబిడ్డల్లో పోషకాహార లోపం, రక్తహీనత, మరియు ప్రసవ సమయంలో మరణాలు సంభవించే ప్రమాదం చాలా ఎక్కువ. బాలికలు చదువుకు దూరమై, చిన్న వయసులోనే ఇంటి బాధ్యతలు మోయాల్సి రావడం వల్ల స్వతంత్రంగా ఎదగలేకపోతారు.మానసిక ఒత్తిడి, బాల్య వివాహం వల్ల బాలికలు శారీరక, లైంగిక, మరియు మానసిక హింసకు, అలాగే కుటుంబంలో దోపిడీకి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. బాలికల పుట్టిన తేదీలను మార్చి వివాహాలు చేస్తే సమాచారం అందించాలి అన్నారు.ఈ కార్యక్రమలో ఎస్ ఐ రఘుపతి షేర్ ఎన్ జీఓ డిస్ట్రిక్ట్ కో - ఆర్డినేటర్ టి.శిరీష,ప్రభాకర్, ప్రశాంతి, కల్పన , గాయత్రి పాల్గొన్నారు.

# గులాబీమయమైన టేకులపల్లి: ఘనంగా 'తెలంగాణ జాతిపిత' కేసీఆర్ జన్మదిన వేడుకలు





**నమస్తే భారత్:టేకులపల్లి,ఫిబ్రవరి17**
తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసి,పదేళ్ల పాలనలో అరుదైన ప్రగతి ముద్ర వేసిన అపర భగీరధుడు,బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు టేకులపల్లి మండల వ్యాప్తంగా అంబరాన్నంటాయి.మంగళవారం మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది.కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ శ్రేణులు,అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సేవా కార్యక్రమాలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు.ప్రభుత్వ పాఠశాలలో పండ్ల పంపిణీ.. చిన్నారుల కేరింతలువేడుకల్లో భాగంగా టేకులపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి,వారికి పండ్లు,మిఠాయిలు పంపిణీ చేశారు."తెలంగాణ బిడ్డల చదువుల కోసం గురుకులాలను ఏర్పాటు చేసి,నాణ్యమైన విద్యను అందించిన మహనీయుడు కేసీఆర్" అని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు.చిన్నారుల మధ్య జరిగిన ఈ వేడుక అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా జిల్లా బీఆర్ఎస్ నాయకులు భూక్య దళ్ సింగ్ నాయక్,మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్ మాట్లాడుతూ భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు"శూన్యం నుండి స్వరాష్ట్రాన్ని నిర్మించి,సాగునీరు,తాగునీరు,విద్యుత్ రంగాల్లో తెలంగాణను దేశానికే దిక్సూచిగా నిలిపిన ఘనత కేసీఆర్ ది.రైతు బంధుతో రైతుకు భరోసా,ఆసరా పింఛన్లతో అవ్వాతాతలకు అండగా నిలిచిన ప్రజా నాయకుడు ఆయన.తెలంగాణ చరిత్ర ఉన్నంత కాలం కేసీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది."మండల సర్పంచ్ మరియు ప్రధాన కార్యదర్శి బోడా బాలునాయక్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి కేసీఆర్ హయాంలోనే అత్యధిక నిధులు అందాయని,అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు ఆయన వేసిన పునాదులు నేడు ఫలితాలను ఇస్తున్నాయని కొనియాడారు. కదం తొక్కిన గులాబీ శ్రేణులుఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు. సర్పంచ్‌లు:లకావత్ నాకా(గోల్యా తండా), బానోత్ రామానాయక్ (చుక్కలబోడు),నరేష్ (బద్దుతండా).ప్రముఖ నేతలు ఉపాధ్యక్షులు బానోత్ రామానాయక్,చిమల సత్యనారాయణ,ఉప సర్పంచ్ అనంతుల వసంత.ముఖ్య కార్యకర్తలు ఉద్యమ నేత భూక్యా లాలునాయక్,మహిళా నాయకురాలు ఆమెడ రేణుక,జీజా,మాజీ ఎంపీటీసీలు జాలాది అప్పారావు,భూక్య బాలకృష్ణ, మాళోత్ పూల్సింగ్, రాజేష్,నాగభూషణం, బాలాజీనాయక్, రాంకుమార్, మౌలన, రవి,హుస్సేన్,బన్సీలాల్,తదితరులు పాల్గొన్నారు.జై కేసీఆర్.. జై తెలంగాణ.. నినాదాలతో టేకులపల్లి పురవీధులు మారుమోగాయి.కేసీఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా వర్ధిల్లాలని వారు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# గంగాదేవిపల్లి వేదికగా సర్పంచుల శిక్షణలో సర్పంచ్ దాసరి రమేష్




**ఖానాపురం ఫిబ్రవరి 17 (నమస్తే భారత్ ) :**
గంగాదేవిపల్లి వేదికగా ఖానాపురం, నర్సంపేట, దుగ్గొండి, రాయపర్తి మండలాలకు చెందిన సర్పంచ్ లకు శిక్షణ తరగతుల సమావేశాన్నీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సర్పంచ్ ల అవగాహన సదస్సులో ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ గ్రామంలో మనతోనే మార్పు రావాలని గ్రామస్తులందరినీ నమ్మకంతో, ఐక్యమత్యంతో ముందుకు నడిపించాలని అన్నారు. నూతన సర్పంచుల ముందు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాన్ని ప్రధాన కర్తవ్యం గా భావించి గ్రామంలో అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. గ్రామ వేదికగా ఆర్థిక వనరులు సమకూరేల కొత్త ఆలోచనలకు ఆవిష్కృతం చేయాలని దీనికి గ్రామస్తుల సహకారం తీసుకోవాలని అన్నారు.

# పానుబోతు రాములు ఘనంగా సన్మానించిన

- **సిపిఐ జిల్లా సమితి సభ్యులు యండి అబ్దుల్ రషీద్**
- **వార్డు నాయకులు కోటి రెడ్డి**



**నమస్తే భారత్:-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ ఎన్నికల్లో మూడో వార్డ్ కౌన్సిలర్‌గా ప్రజల ఆశీస్సులతో విజయం సాధించిన పానుబోతు రాములు ని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వార్డు పరిధిలో ఉన్న ప్రధాన సమస్యలను, అభివృద్ధి అవసరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. దీనికి స్పందించిన పానుబోతు రాములు ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని, అభివృద్ధి పనులను ప్రాధాన్యతగా చేపడతామని హామీ ఇచ్చారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు కోటి రెడ్డి మరియు ఇతర నాయకులు,తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖానాపురంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ఖానాపురం ఫిబ్రవరి 17 (నమస్తే భారత్ ) :**
తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ( కేసీఆర్) 72 జన్మదిన సందర్భంగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ ఖానాపురం మండల పార్టీ ఆధ్వర్యంలో ఖానాపురం బొడ్రాయి వద్ద కేక్ కట్ చేసి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు రామసహాయం ఉపేందర్ రెడ్డి ,జాటోతు సదర్ లాల్ ఉపసర్పంచులు ఉప్పు రాజు భూషణబోయిన రాజు,సింగు సుధాకర్ ,పార్టీ నాయకులు వేములపల్లి సునీత ,ఈలపొంగు కొమరమ్మ, గుండ్లపల్లి మంజుల ,మౌలానా తిరుపతిరెడ్డి ,రవీందర్ రావు, మచ్చిక అశోక్ , బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ వడ్డే రాజశేఖర్ వల్లపు శ్రీను గుండ్లపల్లి విజయ్ ,జాకీర్ హుస్సేన్ గుగులోత్ కిషన్ దేవినేని ప్రసాద్ ఆబోతు అశోక్ ,మఱ్రి రామస్వామి భూక్య వెంకన్న మారబోయిన రాములు బొప్పిడి పూర్ణ చందర్రావు రాగం సతీష్ భూషణబోయిన శ్రావణ్ బంధారపు శ్రీనివాస్ నూనెల కుమారస్వామి గోగినేని శ్రీను పిన్నింటి రామారావు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జన్మదిన వేడుకలు

- **మరిపెడ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో**
- **హాస్పటల్లలో.రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ**
- **మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**



**నమస్తే భారత్:-మరిపెడ**
తెలంగాణ జాతిపిత నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలు, నెరవేర్చిన పోరాట యోధుడు పదేళ్ల పాలనలో 20 ఏళ్ల అభివృద్ధిని కనబరిచిన అపర భగీరధుడు, కనివిని ఎరుగని రీతిలో హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా మార్చి ప్రపంచ ఖ్యాతిని పొందేలా చేసిన ఘనుడు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఆధ్వర్యంలో నవీన్ సార్ గెస్ట్ హౌస్ నందు. కేక్ కట్ చేసి మరియు మరిపెడ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నందు. మరియు మంద వెంకన్న హాస్పిటల్, రాజు హాస్పిటల్, రవి హాస్పిటల్, నాగరాజు హాస్పటల్లలో.రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో.బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మిగౌడ్ సేవలు అభినందనీయం

- **పీసీసీ సభ్యులు దస్రు నాయక్**
- **యువత కు ఆదర్శం సమ్మిగౌడ్ - సర్పంచ్ సూరయ్య**





**నమస్తే భారత్:-కేసముద్రం**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన యూత్ సభ్యులు జినుకల శ్రవణ్ తాత జినుకుల సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, అదేవిధంగా అదే గ్రామానికి చెందిన నడిగడ్డ వెంకటయ్య గుండెపోటుతో మరణించగా ఇరు కుటుంబాలను మంగళవారం గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం జినుకుల సోమయ్య కుటుంబానికి రూ.2500 ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం, అదేవిధంగా వెంకటయ్య కుటుంబానికి రూ.2000 ఆర్థిక సహాయం తో పాటు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దసరా నాయక్ మాట్లాడుతూ. మా గ్రామంలో ఏ కుటుంబం ఆపదలో ఉన్న విషయం తెలియజేయగానే వెంటనే స్పందించి వారికి ఆర్థిక సహాయం చేస్తూ అండగా నిలుస్తున్నందుకు సమ్మయ్య గౌడ్ కి మా తరపున మా గ్రామం తరపున వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు.తెలియజేస్తున్నామని అన్నారు. ఇలాంటి వ్యక్తి ప్రజలకు అందుబాటులో ఉండి తాను చేస్తున్న సేవలు మరువలేనివని అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎదరబోయిన.సూరయ్య,కొండపల్లి రాకేష్ రెడ్డి.యాకాం బరం,పుట్ట ప్రభాకర్ గౌడ్,చీకటి ప్రశాంత్ గౌడ్,మహేష్, సురేష్,రాజేష్,శ్రావణ్, వెంకన్న,యూత్ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు(సి) లో శీనన్న ముందస్తు జన్మదిన సంబురాలు.



**నమస్తే భారత్:-కురవి** టియూడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ పుట్టినరోజు రేపు (18వ తేదీ ఫిబ్రవరి) ఉన్నందున సీరోలు మండలంలోని కొత్తూరు (సి)ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తు జన్మదినోత్సవ వేడుకలు. నిర్వహించారు. ఈ.సందర్భంగా పాఠశాలలోని సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం పదతరగతి విద్యార్థులకు పరీక్షసామాగ్రిని పంపిణి చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కేక్ కట్ చేసి ముందస్తుగా జన్మదిన సంబురాలు జరుపుకున్నారు.ఈ.సందర్భంగా టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.తన పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఈ.పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీరోలు ఇంచార్జ్ యంఇఓ ఇస్లావత్ లచ్చిరాం, గ్రామపెద్దలు మలిశెట్టి వేణు నా. ఆత్మీయసోదరులని, వారి ఆధ్వర్యంలోనే చిన్నారుల మధ్య ముందస్తు జన్మదినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు సమయాన్ని సక్రమంగా వాడుకొని విజయాలు సాధించాలని సిహెచ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ.కార్యక్రమంలో వార్డ్ సభ్యురాలు ఝాన్సీ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, టియుడబ్ల్యూజే(ఐజేయు) కురవి మండలఅధ్యక్షులు గుంటి సురేష్ పాల్గొన్నారు.

# శరవేగంగా ఆలయ నిర్మాణ పనులు: చైర్మన్ నరేంద్రరెడ్డి

- **కవిటంలో ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మన్ నరేంద్రరెడ్డి**
- **సోమేశ్వర స్వామి ఆలయ నిర్మాణం నా పూర్వజన్మ సుకృతం**
- **దేవస్థానం చైర్మన్ గా పదవిని అందించి శ్రేష్టమైన పనిలో భాగస్వామ్యం చేసిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు**
- **కవిటం గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించిన ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు**





**పోడూరు, జనవరి- 17 :** పోడూరు మండలం కవిటం సోమేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర పోలిట్ సభ్యుడు, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ నిధులను మంజూరు చేయడంలో కృషి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గుడిమెట్ల నరేంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సొసైటీ అధ్యక్షుడు ఊడిగ శ్రీనివాసరావు, నాయకులు పెద్దలు ఎంపీటీ వెంకటరెడ్డి, తదితర నాయకులతో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవిటం సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా పదవిని అందించిన స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు రుణపడి ఉంటాను అన్నారు. సోమేశ్వర స్వామి ఆశీస్సులతో, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సహకారంతో అద్వితీయంగా ఆలయ నిర్మాణాన్ని చేసే భాగ్యం నా పూర్వజన్మ సుకృతం అన్నారు. గ్రామ పెద్దలు, ప్రజానీకం, భక్తులు సహాయ సహకారాలు తోడ్పాటుతో నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, అందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గుడిమెట్ల నరేందర్రెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు గుబ్బల అప్పన్నస్వామి , జనసేన అధ్యక్షులు గండేటి సురేష్, కమిటీ అధ్యక్షులు మేడపాటి వరప్రసాద్ రెడ్డి, మేడపాటి పెద్ద వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైన జి హెచ్ ఎస్ భద్రాచలం విద్యార్థులు.



**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.:** భద్రాచలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న జి .రాము మరియు జి .లక్ష్మణ్(సోదరులు) విద్యార్థులు ఈ నెల 10.02.2026 తేదీన జరిగిన జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలలో హ్యాండ్ బాల్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వీరు ఈ నెల19.02.2026 తేదీ నుండి హైదరాబాద్ లో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సదరు విద్యార్థులను పాఠశాల ప్రధానో పాధ్యాయు రాలు జి.పద్మజ ,స్టాఫ్ విద్యార్థులను మరియు యం.రమేష్ (పిడి)ని అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రి నిమ్మల ఎనలేని కృషి : జిన్నూరు గ్రామస్తులు

**పోడూరు, ( నమస్తే భారత్ ), జనవరి- 17 :** పాలకొల్లు నియోజకవర్గం లో ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాల సమగ్ర ప్రగతికి అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎనలేని కృషికి ఆధ్యాంతం రుణపడి ఉంటామని టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు జిన్నూరు గ్రామస్తులు, అన్నారు. జిన్నూరు గ్రామంలో రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు మండల విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం రూ. 6.53 లక్షల వ్యయంతో 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామస్తులు మండల విద్యుత్ శాఖ ఏఈ వి. సత్యనారాయణకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామస్తులు ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రి విశేష కృషి చేస్తున్నారని, ప్రజల సంక్షేమ అభివృద్ధి ముఖ్యంగా మంత్రి రామానాయుడు అహర్నిశలు పనిచేస్తున్నారని, ఆయన కృషికి గ్రామస్తులు రుణపడి ఉంటారన్నారు. నాయకులు జిన్నూరు గ్రామ సొసైటీ అధ్యక్షుడు దేవళ్ల ప్రసాద్, దేవళ్ల శ్రీ రామకోటి మోహన్,గ్రామ పార్టీ అధ్యక్షులు పెనుమత్స కాశిరాజు, కన్వీనర్ ఆచంట సాయిరామ్, ఈపి సురేష్, బుడీ కృష్ణ, వల్లూరి ధనుంజయ, దాసరి రత్నరాజు, పాలవలస తులసిరావు, జడ్డు సూరి, గిరిగి గోపాలకృష్ణ, గుబ్బల శ్రీరామ్,పాటి శీను, చొప్పల శ్రీనివాస్, ఎలకల శీను, జనసేన బిజెపినాయకులు పాల్గొన్నారు.



## చిలుకోడులో ఘనంగా కె. చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు.

**- ఆయన సేవలు చిరస్మరణీయం -- టీఆర్ఎస్ శ్రేణుల ఘన నివాళి**




**నమస్తే భారత్, డోర్నకల్** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని చిలుకోడు గ్రామంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు కాడెం బాబు ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా సర్పంచ్ రాయల వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ రమన బోయిన రాజు, వార్డు సభ్యులు మరియు పార్టీ శ్రేణులు కలిసి కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర చారిత్రాత్మకమని కొనియాడారు. సంక్షేమ పథకాల అమలు, రైతు బంధు, దళిత బంధు వంటి పథకాల ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ఆయన చూపిన దారిని అనుసరిస్తూ పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మార్చి 16 నుంచి ఒంటిపూట బడులు

**- ఏప్రిల్ 24 నుంచిజూన్ 11 వరకువేసవి సెలవులు**

**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**
ఒంటిపూట బడులు మార్చి 16 నుంచి ప్రారంభంకానున్నాయి. ఉదయం 8గం : నుంచి మధ్యాహ్నం 12:30 గం టల వరకే బడులు నడుపుతారు. 12:30 గంటల సమయంలో మధ్యాహ్న భోజనాన్ని అందజేస్తారు. పదో తరగతి పరీక్ష కేంద్రాలున్న సెంటర్లలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు నడుపుతారు. పరీక్షలున్నంత కాలం పదో తరగతి స్పెషల్ క్లాసులు నడుస్తాయి. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఇస్తారు. జూన్ 12 నుంచి 2026 -27 కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమవుతుంది. రంజాన్ నేపథ్యంలో ఉర్దూ మీడియం బడులు, డైట్ కాలే జీలకు ఫిబ్రవరి 19 నుంచి మార్చి 20 వరకు ఒంటిపూట నిర్వహించే వెసులుబాటు ఇచ్చింది. ఉదయం 8 నంచి మధ్యాహ్నం 1:30గంటల వరకు వీటిని నడపాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ పేర్కొన్నారు. మార్చి 20 తర్వాత బడులు, డైట్ కాలేజీలను అదనంగా నడుపాల్సి ఉంటుందని స్పష్టంచేశారు.




## సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన

**- పని భారం తగ్గించాలి.. అర్హులకు ఉద్యో గోన్నతులు కల్పించాలి**

**- 19 తేదీ వరకు జరిగే నిరసన కార్యక్రమం ఐక్యతతో విజయవంతం చేయాలి**



**పోడూరు (నమస్తే భారత్) ఫిబ్రవరి 17 :** రెవెన్యూ అధికారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వీఆర్వోలు పోడూరు తహసీల్దారు కార్యా లయం వద్ద రోజు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. పని భారం తగ్గించాలని, అర్హులకు ఉద్యో గోన్నతులు కల్పించాలని నినాదాలు చేశారు. వీఆర్వోల సంఘం రాష్ట్ర నాయకుడు మిరియాల లక్ష్మి నారాయణ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులంతా ఐక్యతతో ఈ 19వ తేదీ వరకు కొనసాగించే నిరసన కార్యక్రమాల్లో వీఆర్ఎలు, సర్వేయర్లు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కాళేశ్వరం నీళ్లతో కష్టాలు తీర్చిన భగీరథుడు.. గోదావరి జలాల మధ్య కేసీఆర్ జన్మదిన వేడుకలు

**తొగుట, ఫిబ్రవరి 17:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు సిద్దిపేట జిల్లా తొగుట మండలంలో ఆయన సాకారం చేసిన గోదావరి జలాల మధ్య నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కేక్ కట్ చేసి కేసీఆర్కు శుభాకాంక్షలు తెలిపారు. గోదావరి జలాలతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కుతుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.కేసీఆర్ 72వ జన్మదినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి అనంతరం చందాపూర్లోని కూడవెల్లి వాగు మత్తడి వద్ద పొంగిపొర్లుతున్న గోదావరి జలాల మధ్య కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు తొగుట పీహెచ్సీలో మొక్కలు నాటారు. రోగులకు పండ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనితర సాధ్యమైన తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేయడంతోపాటు తెలంగాణను 9 ఏళ్లలో దేశంలోనే అభివృద్ధి, సంక్షేమంలో ముందు వరుసలో నిలిపిన ఘనత కేసీఆర్కే దక్కుతుందన్నారు. తెలంగాణ సాధించడంతోపాటు కరువు కాటకాలతో తల్లడిల్లిన తెలంగాణలో గోదావరి జలాలు పారించడంతోపాటు నిధులు, నియామకాలు అందించి తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మీద కేసీఆర్పై దుష్ప్రచారం చేస్తుందని, నేడు తాగునీళ్లు, సాగునీళ్లు, నాణ్యమైన కరెంటు, సంక్షేమ పథకాలు కేసీఆర్ చొరవతోనే సాధ్యమ




య్యాయన్నారు. మండల ప్రజల పక్షాన కేసీఆర్కు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏడుపాయల దుర్గమ్మ, కొమురవెల్లి మల్లన్న, యాదాద్రి నర్సింహ్మస్వామి, కొండపోచమ్మ, వేములవాడ రాజేశ్వర స్వామి ఆశిస్సులతో, మళ్లీ సీఎం కావాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు బక్క కనకయ్య, జి రాజిరెడ్డి, కోల వెంకటేష్ గౌడ్, నాయకులు బాసిరెడ్డి శ్రీకాంత్, చిలువేరి మల్లారెడ్డి, దోమల కొమురయ్య, బోధనం కనకయ్య, వెల్పుల స్వామి, కంది రాంరెడ్డి, కుర్మ యాదగిరి, డబ్బికారి పెంటోజి, సుతారి రమేష్, కొమ్ము శరత్, మంగ నర్సింహులు, నంట పరమేశ్వర్ రెడ్డి, బండారు స్వామిగౌడ్, బిక్కునూరి శ్రీశైలం, మాదాసు అరుణ్ కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ గౌడ్, తగరం అశోక్, కర్ణాకర్ రెడ్డి, పులిగారి శివయ్య, బైరాగౌడ్, ఎల్లం, పర్శయ్య, లింగం, ప్రశాంత్, రాజిరెడ్డి, యాదగిరి, భాస్కర్ గౌడ్, రమేష్, అభిద్ హుస్సేన్, సంతోష్, జనార్ధన్ రెడ్డి, వెంకట్ గౌడ్, కర్ణాకర్, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు, బాలరాజు, పిట్ల వెంకటేష్, జహంగీర్, ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్, శివ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.కాళేశ్వరం నీళ్లతో కష్టాలు తీర్చిన భగీరథుడు కేసీఆర్..నిజాంపేట, ఫిబ్రవరి17: కాళేశ్వరం నీళ్లతో రైతుల కష్టాలు తీర్చిన భగీరథుడు తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కెసిఆర్ అని మాజీ ఎంపీపీ సంపత్, మాజీ సర్పంచ్ స్వామి అన్నారు. మంగళవారం నిజాంపేట మండలంలోని నందిగామ బస్ స్టాప్ వద్ద సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి టపాకాయలు కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల అమలులో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గెల్లు రాజం నాయకులు బాజా తిరుమల్, బుచ్చ నర్సింలు, కృష్ణ గౌడ్, ఆకుల రాములు తదితరులు ఉన్నారు.

## కొందరికాల.. కొందరికిలా.. ఎందుకలా?

**- భోజనాల వడ్డింపులో పక్షపాతమా?**

**- పుర అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు**





**నమస్తే భారత్, డోర్నకల్.** పురపాలక నూతన పాలకవర్గం కొలువు తీరుతున్న వేళ ఆ శాఖ అధికారుల తీరు తీవ్ర విమర్శలకు దారితీసింది.మంగళవారం మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో భోజన ఏర్పాట్లు జరిపారు. ఉన్నతాధికారులకు, సిబ్బందికి,నాయ కులకు మీడియా మిత్రులకు వడ్డించారు.ఉన్నతాధికారులకు రుచికరమైన భోజనం అందించడం హర్షించదగ్గ విషయం.ఇదిలా ఉంటే కొందరు పుర సిబ్బందికి, నలుగురైదుగురు పోలీస్ అధికారులకు కమిషనర్లో చాంబర్ లో మాంసం వడ్డించి.. మిగతా అందరికీ ఆలుగడ్డ,సాంబార్ తో సరి పెట్టడం గమనర్హం.కొందరైతే మాంసాన్ని తినలేక వదిలేయడం కోసమెరుపు.అది గమనించిన పలువురు ముక్కున వేలేసుకున్నారు. వ్యయం ప్రభుత్వ ఖాతాలోకే జమవుతున్నప్పుడు అందరికీ ఒకే రకంగా చూడాల్సిన మున్సిపల్ అధికారి పక్షపాత ధోరణి ఏంటని ప్రశ్నిస్తున్నారు.

## 'తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసిన మహా నాయకుడు కేసీఆర్'

**జహీరాబాద్, ఫిబ్రవరి 17 :** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన మహానేత కేసీఆర్ అని సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్, నర్సాపూర్ ఎమ్మెల్యేలు కొనింటి మాణిక్రావు, సునీత లక్ష్మారెడ్డి ఉన్నారు. మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు కేసీఆర్ ప్రాణత్యాగాలకు సిద్ధమై ఉద్యమాన్ని నడిపారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగాలకు సిద్ధమై, తన్ను తాను మరిచి, లక్షలాది మంది తెలంగాణ బిడ్డల ఆకాంక్షలను తన ఊపిరిలో మోసుకెళ్లిన గొప్ప నాయకుడు



అన్నారు. ఆనాడు ప్రత్యేక తెలంగాణ కల అసాధ్యం అని అనుకున్న సమయంలో, ఉద్యమాన్ని ఆ దిశగా మార్చిన గొప్పనాయకుడు కేసీఆర్ అని కొనియాడారు.ప్రత్యేక తెలంగాణ వెనకడుగు వేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ నాయకత్వంలో అనేక చారిత్రక నిర్ణయాలను తీసుకొని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సాగునీటి ప్రాజెక్టులు, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి చారిత్రక కార్యక్రమాల ద్వారా తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. తెలంగాణ అంటే పేదరికం కాదు, తెలంగాణ అంటే అభివృద్ధి, గౌరవం, ఆత్మవిశ్వాసం అని దేశానికి చాటి చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, మాజీ జెడ్పీటీసీ స్వప్న భాస్కర్, మాజీ పట్టణ అధ్యక్షుడు మొహియుద్దీన్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, జహీరాబాద్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు స్వప్న ప్రవీణ్ కుమార్, ప్రేమలత శంకర్ రెడ్డి, బిల్లిపురం పాండు, గౌస్ గౌరీ, ఎర్రోళ్ల దీపక్, విజయ రాజు, ప్రవీణ్ జహా యాకూబ్ , జాకీర్, స్రవంతి రవికిరణ్, అన్నపూర్ణ అశోక్ షేరి, జాహేద్, సుజిత విశ్వేశ్వర్, పర్వీన్ బేగం అబ్దుల్లా, పెద్ద భాయ్ మహిపాల్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణులను కాపాడుకుందాం !

ఇటీవల పెద్దపులుల జనావాసాల్లోకి వచ్చి హడలెత్తించాయి. అడపాదడపా చిరుతలు వస్తూనే ఉన్నాయి. అక్కడక్కడా ఎలుగుబంట్లు దాడి చేస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో అడవిపందులు, జింకలు పంటలపై దాడులు చేస్తున్నాయి. ఏనుగులు కూడా పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఇకపోతే కోతుల దాడికి హద్దే లేకుండా పోయింది. ఇలా ఇవన్నీ జనావాసాల్లో ఎందుకు వస్తున్నాయో జనాలు ఆలోచించడంలేదు. ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇవన్నీ ఇలా జనావాసాల మీద పడడానికి కారణం మనమే. అడవులను, కొండలను ధ్వంసం చేసిన పాపానికి భయాన్ని అనుభవిస్తున్నాం. ఇప్పటికీ ఈ విధ్వంసం ఆగడం లేదు. ఆపాలన్న ఆలోచన రావడం లేదు. మనమే ప్రకృతిని ఇలా విధ్వంసం చేస్తూ పోతే ఇకముందు తరాలు ఇంతకు మించి దారుణాలు ఎదుర్కోక తప్పదు. వానరాలు ఊళ్లమీద పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా సంచరించే పులులు, చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి వన్యమృగాలు ఇవాళ మన గడప వరకూ వచ్చేస్తున్నాయి. వన్య ప్రాణులు అడవి దాటి, జనారణ్యంలోకి రావడానికి ప్రధాన కారణం మనం అడవిగా భావిస్తున్న ప్రాంతంలో అవి జీవించలేకపోవడం. వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమృద్ధిగా వుంటే, అవి బిక్కుబిక్కుమంటూ రోడ్ల మీదకు రావు. మనిషిలోని నాగరిక లాభాపేక్ష వృక్ష, జంతు, పక్షి జాతుల క్షీణతకు దారితీస్తోంది. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర కీలకం. కానీ, భారతదేశంలో జనాభా విస్ఫోటనం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి వంటి కార్యకలాపాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా పర్యావరణ సమతుల్యత లోపిస్తోంది. వన్య మృగాలను చూసినప్పుడు, వాటిని హింసించకుండా అధికారులకు తెలియజేసే ప్రయత్నాలు రావాలి. గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నడపాలి. సంబంధిత ప్రభుత్వ శాఖలు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం, ప్రజలు ఆత్మరక్షణ చేసుకుంటూనే, హింసకు దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించడం అత్యవసరం. కేరళలో 'వన్యమృగ బీటర్లు' వంటి స్వచ్ఛంద సంఘాలు వన్య మృగాలను పట్టి, అడవుల్లో విడిచిపెడతారు. అలాగే, సోలార్ ఫెన్సింగ్, బయోఫెన్సింగ్ వాడుతారు. వన్యప్రాణులను మన 'అతిథులు'గా చూడాలి. వాటిని తిరిగి అడవిలోకి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అడవుల పునరుద్ధరణకు పూనుకోవాలి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలి. మనిషిని, వన్యమృగాన్ని రక్షించే ఏకైక మార్గంఅడవులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న సంగతి గుర్తించాలి. అడవులను నరికివేయడం,ఖనిజాల వెలికితీత పేరుతో కొండలను ధ్వంసం చేయడం వల్ల జరుగుతున్న దుష్పరిణామం ఇది. సహజవనరులను దోచుకోవడానికి అటవీ భూములను కట్టబెట్టడం, అభివృద్ధి పేరుతో ప్రకృతి సిద్ధమైన సహజ ఆవాసాలను, టూరిజం పేరుతో కొండలు, గుట్టలను ఛిద్రం చేయడం వంటి దుశ్చర్యల ఫలితమే ఈ ఫలితం అని గుర్తించాలి. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని అటవీ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం వన్యమృగాల దూకుడు మాత్రమే కాదు, మనిషి దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన కూడా! అ వన్యప్రాణుల వలసకు మూల కారణం మానవాభివృద్ధి తెచ్చిన దురాశ. దేశంలో 1951లో 40.4 శాతం అటవీప్రాంతం ఉండగా, ఇప్పుడది 21.7 శాతానికి తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు, మైనింగ్, రోడ్లు, రియల్ ఎస్టేట్‌లు సహజ అడవులను మింగేస్తున్నాయి. దాదాపు 70 శాతం మంది భారతీయులు అడవులకు సమీపంలోనే నివసిస్తున్నారు. మనిషి- వన్యప్రాణుల సంఘర్షణ వల్ల ప్రతి సంవత్సరం 500



మందికి పైగా మరణిస్తున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇది వందలాది వన్యమగాల మరణాలకూ కారణమౌతోంది. 'భూమి మనందరి ఆస్తి కాదు'. కానీ మనం అడవులను సొంత 'ఆస్తి'గా భావిస్తూ విధ్వంసానికి పాల్పడుతుండటం వల్లే ప్రకృతి తిరుగుబాటు చేస్తోంది. ఇటీవల తెలంగాణ,తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు కొన్ని రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిందో పెద్దపులి. ఎట్టకేలకు అటవీశాఖ సిబ్బంది దానికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. తెలంగాణలోని జనగామ, సిద్ధిపేట జిల్లాల పరిధిలోనూ పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి పులి తదితర జంతుజాలం వచ్చేస్తున్నాయి. ఏనుగులు సైతం పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నెమళ్ల వంటి అరుదైన పక్షులకూ భద్రత లేకుండాపోయింది. ఇది సహజ పర్యావరణ వ్యవస్థలను భంగపరచడంతో పాటు, జీవవైవిధ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. ఒక చెట్టు పడిపోతే పది చెట్లను నాటడం అలవాటు చేయాలి. ఇప్పుడు దేశానికి కావాల్సింది అటవీ సంరక్షణ, ప్రకృతి విధ్వంసం ఆపడం. అడవుల నరికివేతను అరికట్టాలన్న దృఢనిర్ణయం, మానవుల నుంచి రక్షణ కల్పించడం అన్నది ఉద్యమంగా సాగాలి. ప్రకృతి మనకు ఇచ్చిన బహుమతి అడవి. మనం దాన్ని కాపాడుకోవడం ద్వారా మనలను మనం రక్షించుకోవాలి. ప్రకృతిపై మనిషికి అధికారం లేదు. బాధ్యత మాత్రమే వుంది అన్న విషయాన్ని గుర్తించాలి. అప్పుడే వన్యప్రాణులకు రక్షణ ఉంటుంది.




## ప్రత్యూష కేసులో సిద్ధార్థరెడ్డికి చుక్కెదురు

**• నాలుగు వారాల్లో లొంగిపోవాలని సుప్రీం ఆదేశం**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17:** సినీ నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్ధార్థ రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. నాలుగు వారాల్లో పోలీసుల ఎదుట లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు విధించిన రెండేళ్ల శిక్షను సుప్రీం ధర్మాసనం సమర్థించింది. పోస్టుమార్టంను అన్ ప్రొఫెషనల్‌గా నిర్వహించారని ఉన్నతన్యాయస్థానం వ్యాఖ్యానించింది. కాగా, 2002 ఫిబ్రవరి 23న నటి ప్రత్యూష, ఆమె ప్రియుడు సిద్ధార్థ రెడ్డి కలిసి పురుగుల మందు కలిపిన కూల్ డ్రింక్ తాగడం తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ప్రత్యూష మరుసటి రోజు మరణించగా.. సిద్ధార్థ రెడ్డి చికిత్స తర్వాత కోలుకున్నాడు. ఇది ఆత్మహత్యాయత్నమా లేక ఆత్మహత్యకు ప్రేరేపించడమా అనే దానిపై వివాదం చెలరేగింది. ఇది హత్యే అని ప్రత్యూష తల్లి సరోజినీ దేవి ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు తర్వాత సిద్ధార్థ రెడ్డిపై సెక్షన్ 306 కింద కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో 2004లో సిద్దార్థ రెడ్డికి సెషన్స్ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. 2011లో హైకోర్టు.. ఈ శిక్షను రెండేళ్లకు తగ్గించి, రూ.50,000 జరిమానా విధించింది. ఈ తీర్పుపై సిద్దార్థ రెడ్డి, ప్రత్యూష తల్లి ఇద్దరూ 2012లో సుప్రీం కోర్టులో అప్పీల్ చేశారు. హైకోర్టు విధించిన జైలుశిక్షను సవాలు చేస్తూ నిందితుడు సిద్దార్థరెడ్డి, అతడికి శిక్ష పెంచాలంటూ నటి ప్రత్యూష తల్లి సరోజిని సుప్రీం కోర్టును ఆశ్రయించారు. 2025 నవంబర్‌లో వాదనలు విన్న సుప్రీంకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు తుది తీర్పు ఇచ్చింది. సిద్దార్థ రెడ్డి పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం.. హైకోర్టు శిక్షను సమర్థించింది.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17**: వివాహాది శుభకార్యాల సీజన్ మొదలైన వేళ బంగారం ధరలు స్వల్పంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకున్న పరిణామాల ప్రభావంతో తెలుగు రాష్టాల్లో బంగారం, వెండి ధరలు వరుసగా రెండో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. మంగళవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధరపై ఏకంగా రూ.1,530 తగ్గి రూ.1,54,910 వద్ద కొనసాగుతోంది. గడచిన రెండు రోజుల్లో రూ.2,840 మేర ధర తగ్గడం విశేషం. ఇక అభరణాల తయారీలో వినియోగించే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై రూ.1,400 తగ్గి రూ.1,42,000కు చేరింది. బంగారంతో పాటే వెండి ధర కూడా భారీగా పతనమై కేజీ ధర రూ.2,65,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 5 వేల డాలర్ల మార్కు నుంచి 4,930 డాలర్ల స్థాయికి పడిపోవడంతో దేశీయంగా కూడా ధరలు దిగొచ్చాయి. దానికి తోడు డాలర్ విలువలో మార్పులు కూడా బులియన్ మార్కెట్‌పై ప్రభావం చూపాయి.

## గంజాయితో మహాశివుడికి అపచారం

**దుండుగుల దుందుడుకు చర్యలపై సిపి ఆగ్రహం**

**తక్షణ చర్యలకు సజ్జన్నార్ ఆదేశం**

**హైదరాబాద్,ఫిబ్రవరి 17:** శివరాత్రి పర్వదినం వేళ గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. దేవాలయం వద్ద శివునికి గంజాయిని ప్రసాదంగా సమర్పించబోయారు కొందరు ప్రబుద్ధులు. అంతేకాదు.. దీనిని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. సదరు వ్యక్తుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయాన్ని నేరుగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కి దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై సీరియస్‌గా స్పందించిన సీపీ సజ్జనార్.. వీడియోలోని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసు సిబ్బందిని ఆదేశించారు. సీపీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు.. సదరు గంజాయి



బ్యాచ్‌ను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని శంషాబాద్ ధర్మగిరి దేవాలయం వద్ద మహా శివునికి గంజాయిని ప్రసాదంగా పెడుతున్నామంటూ కొందరు యువకులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దేవుడికి అందరూ కొబ్బరికాయ కొడితే.. తాము ప్రత్యేకంగా గంజాయి పెడుతున్నామంటూ వీడియోలో వివరించారు. దీనిని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు.. నగర సీపీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలతో వీడియోను పరిశీలించి.. సదరు యువకులు బడంగ్‌పేట్‌కు చెందిన చరణ్‌తోపాటు అతడి స్నేహితులుగా పోలీసులు గుర్తించారు. వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ తరహా రీల్స్ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని యువకులను నగర సీపీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.



## జగన్ అక్రమాస్తుల కేసు


**• ఐఎఎస్ శ్రీలక్ష్మికి దక్కని ఊరట**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17: వైసిపి అధినేత వైఎస్.జగన్ అక్రమస్తుల కేసులో ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. జగన్ అక్రమాస్తుల కేసులో తన పేరును తొలగించాలని కోర్టులో దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సమర్థిస్తూ సుప్రీం కోర్టు ఈ పిటిషన్ రిజెక్ట్ చేసింది. ఓబులాపురం గనుల కేసులో నిబంధనలకు అనుగుణంగా వెళ్లానని ఐఎఎస్ శ్రీలక్ష్మి సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. అయితే శ్రీలక్ష్మి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారని, ఆమె మరిది భారీగా అక్రమాస్తులు సంపాదించారని ధర్మాసనానికి సిబిఐ వెల్లడించింది. ఆమె లంచం కూడా డిమాండ్ చేసినట్టు సాక్ష్యాలు వాంగ్మూలం ఇచ్చారని సుప్రీం ధర్మాసనానికి సిబిఐ అధికారులు తెలిపారు. విచారణ అనంతరం శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

## మేకలపై చిరుత దాడి

**అనంతపురం,ఫిబ్రవరి 17:**

గుడిబండ మండలంలోని చిగతుర్పి గ్రామంలో లింగప్పకు చెందిన రెండు మేకలు చిరుతదాడిలో మృతిచెందాయి. బాధితుడు లింగప్ప ఇంటివద్ద కట్టేసిన మేకలపై ఆదివారం రాత్రి చిరుత దాడి చేసి చంపింది. దీంతో రూ.20వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ఫారెస్ట్ అధికారులు గ్రామానికి చేరుకుని మేకల కళేబరాలను పరిశీలించారు. అనంతరం పశువైద్యాధికారులతో పోస్ట్‌మార్టం నిర్వహించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ అస్థిత్వ శిఖరం కేసీఆర్

**- కెసిఆర్ జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి**





**పరిగి ఫిబ్రవరి 18 :** బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, నివాసంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై బీఆర్ఎస్ నాయకులతో కలసి కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, అనంతరం నాయకులతో కలిసి ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రం కోసం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను, 62 ఏళ్ల కలను సాకారం చేయడమే కాకుండా, తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రెండుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చారని వారు గుర్తుచేశారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తూ మౌలిక సదుపాయాల కల్పన, అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. తెలంగాణ ప్రజల కలలు సాకారం కావాలంటే రాబోయే రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని వారు ఆకాంక్షించారు. భగవంతుడి ఆశీర్వాదంతో ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్, మాజీ ప్రజా ప్రతినిధులు, పరిగి నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి రెడ్డి కాన్వాయ్ పై కాంగ్రెస్ కార్యకర్తల రాళ్ల దాడి

**- చైర్మన్ పదవి ఇస్తామని ఇంత మోసం చేస్తారా**
**- తిరుపతి రెడ్డి చేసిన మోసన్ని ప్రశ్నిస్తే లాటి చార్జ్ చేయిస్తారా**
**- వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తాం బాధితుడు కౌన్సిలర**





**కొడంగల్ ఫిబ్రవరి 18 :** మున్సిపల్ చైర్మన్, ను చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థికి మాట ఇచ్చి మూడు కోట్లు ఖర్చు చేయించి తీరా తనను కాదని మరొకరికి మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వడమే కాకుండా ప్రశ్నించిన బాధితుడి అనుచరులపై పోలీసులతో లాటి ఛార్జ్ చేయించిన ముఖ్యమంత్రి సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి, ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నారాయణపేట, జిల్లా మద్దూరు మున్సిపల్ చైర్మన్, పదవి ఇప్పిస్తానని బంగారు గోవింద్ ముదిరాజ్, కు మాట ఇచ్చి గోవింద్ తో మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేయి ంచిన తర్వాత మరొకరికి చైర్మన్ పదవి ప్రకటించడంతో గోవింద్ అనుచరులు తన గెలుపుకు పనిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తిరుపతి రెడ్డి, కాన్వాయ్, ను అడ్డుకొని మద్దూరు మున్సిపల్ చైర్మన్ పదవి ముదిరాజ్, లకు ఇస్తామని మాకు మోసం చేసి మరొకరికి ఎలా ఇస్తారంటూ ప్రశ్నిస్తూ కాన్వాయ్, వెళ్లకుండా అడ్డంగా నించొని నిరసన చేపట్టడంతో సొంత పార్టీ కాంగ్రెస్ కార్యకర్తలని చూడకుండా పోలీసులతో ఇష్టం వచ్చినట్టు లాఠీచార్జి చేయించిన తిరుపతి రెడ్డి, తీరుకు నిరసనగా ఒక్కసారిగా కార్యకర్తలు అందరూ రాళ్లతో కాన్వాయ్ పై దాడికి పాల్పడ్డారు. అనంతరం పోలీసులు, ఎక్కడికక్కడ లాటి ఛార్జ్ చేయడంతో గొడవ సర్దమనేది దీంతో తిరుపతిరెడ్డి అక్కడి నుండి వెళ్లిపోయారు అనంతరం బాధితుడు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి తాజా కౌన్సిలర్ గోవిందు తన అనుచరులు మీడియాతో మాట్లాడుతూ.... నిరంతరం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ.. ప్రతిపక్ష నాయకుల ఆరోపణలు ఖండిస్తూ... పార్టీకి కట్టుబడి పనిచేసిన నాకు తిరుపతి రెడ్డి, ఇంత మోసం చేస్తాడని అనుకోలేదని గోవింద్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతిరెడ్డి చెప్పిన మాటకు కట్టుబడి మూడు కోట్ల రూపాయలు అప్పు చేసి మరి ఖర్చు చేసుకున్నాను కానీ తీరా చూస్తే నాకు ఇంత మోసం చేసి మరొకరికి చైర్మన్ పదవి ఇవ్వడం ఎంతవరకు కరెక్ట్ అని తిరుపతి రెడ్డి తీరుపై మండిపడ్డారు. ఏ హోదా లేకపోయినా అధికారులు సైతం అతడికి రాచ మర్యాదలు చేస్తున్నారు. నియోజకవర్గంలో జరిగిన పార్టీ కార్యక్రమాలలో సైతం ముదిరాజ్ బిడ్డలను అవమానిస్తూ అగ్రవర్ణాలకు పెద్దపీట వేస్తున్నారు. అంటూ వారు మండిపడ్డారు. అధికారం ఉందని విర్రవీగుతున్న మీకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని వారు హెచ్చరించారు.

# మహిళా హత్య కేసులో నిందితుడికి జీవితఖైదు

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్ ఫిబ్రవరి 18 :** మహిళా దారుణ హత్య కేసులో వికారాబాద్ కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దారుణ హత్య, అత్యాచార కేసులో నిందితుడికి జీవితఖైదు విధిస్తూ వికారాబాద్ ఒకటవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు మంగళవారం చారిత్రాత్మక తీర్పు వెల్లడించింది. ఈ కేసు వివరాలను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా వెల్లడిస్తూ, నేరస్థులకు కఠిన శిక్షలు పడేలా చేయడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు. 2024లో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులుమామిడి గ్రామ శివారులో ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం కాగా, తిమ్మాపురం మాధవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి వికారాబాద్ టౌన్ ఎస్ఐ అనిత క్రైమ్ నంబర్ 30/2024 కింద ఐపిసి సెక్షన్లు 302, 376, 379, 404, 201 కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీస్ అధికారులు భాదితురాలు చేవెళ్ళ గ్రామానికి చెందిన ఎర్రోల్ల అనుసుజ గా గుర్తించినారు టెక్నికల్, శాస్త్రీయ ఆధారాలతో నిందితుడు వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లి గ్రామానికి చెందిన తలారి బాబు, అలియాస్ అవుసుపల్లి బాబు, 32 ఏళ్లు అని గుర్తించి అరెస్ట్ చేసి, పక్కా ఆధారాలతో కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు.కేసు పూర్వాపరాలను పరిశీలించిన సిహెచ్. చంద్ర కిషోర్, అదనపు జిల్లా సెషన్స్ జడ్జి, వికారాబాద్) నిందితుడిపై నేరం రుజువు కావడంతో సెక్షన్ 302 ఐపీసీ హత్య కింద జీవితకాల కారాగార శిక్ష రూ.5,000 జరిమానా, సెక్షన్ 201 × ఐపిసి ఆధారాల చెరిపివేత కింద 7 ఏళ్ల జైలు శిక్ష మరియు రూ. 2,000, జరిమానా, అలాగే సెక్షన్ 404 ఐపిసి సొత్తు అపహరణ కింద 3 ఏళ్ల జైలు శిక్ష, రూ. 2,000, జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించిన దర్యాప్తు అధికారులు ఏ.అంజనేయులు, టి. శ్రీను, ఏ. నాగరాజు, బి. భీమ్ కుమార్, కె. రఘు కుమార్ లను జిల్లా ఎస్పీ అభినందించారు. అలాగే, కోర్టులో బలమైన వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెరాజ్ ఫిర్దౌస్ ని, సాక్ష్యాధారాల సమర్పణలో విశేష కృషి చేసిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లు ఎల్. నరేందర్, జి. మాణిక్ ప్రభు మరియు లైజన్ ఆఫీసర్ ఎస్. నిరంజన్ గౌడ్ ని ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు.

# తక్కువ తిన్నా అసిడిటీ వస్తోందా అసలు కారణాలు ఇవే..



ఈ రోజుల్లో అసిడిటీ, గ్యాస్, గుండెల్లో మంట వంటి సమస్యలు చాలా సాధారణంగా మారాయి. ఇవి కేవలం కారం ఎక్కువ తినడం వల్ల మాత్రమే కాకుండా, కొన్ని సందర్భాల్లో కడుపులో ఆమ్లం (ఆసిడ్) తక్కువగా ఉత్పత్తి కావడం వల్ల కూడా వస్తాయి. కడుపులో ఉత్పత్తి అయ్యే హైడ్రోక్లోరిక్ ఆమ్లం ఆహారాన్ని జీర్ణం చేయడంలో, పోషకాలను శరీరం గ్రహించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది.వయస్సు పెరగడం, ఎక్కువకాలం యాంటాసిడ్ మందులు వాడడం, ఒత్తిడి, పోషక లోపాలు, ముఖ్యంగా జింక్, విటమిన్ దీ12 లోపం కడుపులో ఆమ్లం ఉత్పత్తిని తగ్గిస్తాయి. ఈ పరిస్థితిలో ఆహారం సరిగా జీర్ణం కాక కడుపులో ఎక్కువసేపు ఉంటుంది. దీనివల్ల గ్యాస్, కడుపులో ఉబ్బరం, ఛాతీలో మంట, పుల్లని త్రేనుపు, గొంతులో మంట వంటి సమస్యలు వస్తాయి. అంతేకాకుండా సరైన సమయానికి తినకపోవడం, టీ, కాఫీ, కార్బొనేటెడ్ పానీయాలు ఎక్కు వగా తాగడం, వేయించిన, ప్రాసెస్ చేసిన ఆహారాలు తీసుకోవడం, ఎక్కువసేపు ఆకలితో ఉండటం, ఒక్కసారిగా ఎక్కువగా తినడం కూ డా అసిడిటీకి కారణమవుతాయి. ధూమ పా నం, మద్యం సేవించడం, కొన్ని మందుల దుష్ప్రభావాలు, హార్మోన్ల మార్పులు కూడా ఈ సమ స్యను పెంచుతాయి.అసిడిటీని నివారించే చిట్కా లు..రోజూ సమయానికి, సమతుల్య ఆహారం తీసుకోవాలి.ఒక్కసారిగా ఎక్కువ తినకుండా, కొద్దికొద్దిగా పలుమార్లు తినాలి.వేయించిన, చాలా కారంగా ఉండే ఆహారాలను తగ్గించాలి.

తిన్న వెంటనే పడుకోకుండా కనీసం 30 నిమిషాలు నడవాలి.రోజుకు

తగినంత నీరు తాగాలి.ఒత్తిడిని తగ్గించడానికి యోగా, ధ్యానం చేయాలి.టీ, కాఫీ, గ్యాస్ పానీయాల వినియో గాన్ని తగ్గించాలి.ఈ చిన్న జాగ్రత్తలు పాటిం చడం ద్వారా అసిడిటీ సమస్యను నియం త్రిం చవచ్చు. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# కుల్కచర్ల లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు


**- పాల్గొన్న మండల పార్టీ నాయకులు**





**పరిగి ఫిబ్రవరి 18 :**
తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వివేకానంద విగ్రహం ముందు కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ కెసిఆర్ సార్ జన్మదిన శుభాకాంక్షలు అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ వివిధ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకులు, మాట్లాడుతూ.. తన ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కెసిఆర్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందని చెప్పారు.అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు,
బెదిరింపులకు పాల్పడిన చెప్పు కోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. రేండేళ్ల తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమే అని అన్నారు.మాకు మీరు చాలా నేర్పించారని, మేము అధికారంలోకి వచ్చాక అమలు చేస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ జన్మదిన వేడుకలలో మండల మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమ కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆకలి లేకపోవడం వ్యాధికి సంకేతమా



ఆకలి మన ఆరోగ్యానికి ముఖ్యమైన సూచిక. శరీరానికి శక్తి అవసరమైనప్పుడు సహజంగా ఆకలి వేస్తుంది. అయితే ఎలాంటి స్పష్టమైన కారణం లేకుండా ఆకలి తగ్గిపోతే దాన్ని సాధారణంగా తీసుకోవడం సరైంది కాదు. ఇది శరీరంలో జరుగుతున్న కొన్ని ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు. కాబట్టి, ఆకలి తగ్గుతుంటే నిర్లక్ష్యం చేయకుండా.. దాని వెనుక ఉన్న కారణాలను తెలుసుకోవడం అవసరం.ఆకలి తగ్గితే వచ్చే సమస్యలివే..సమయానికి, సరైన పరిమాణంలో ఆహారం తీసుకోకపోతే శరీరానికి అవసరమైన పోషకాలు అందవు. దీని వల్ల బలహీనత, తలతిరగడం, చిరాకు, అలసట, పనిపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయి. దీర్ఘకాలంగా ఆకలి లేకపోతే బరువు తగ్గడం, పోషకాహార లోపం, చర్మం, జుట్టు సమస్యలు, నిద్రలేమి వంటి సమస్యలు కూడా కలగవచ్చు. రోజువారీ పనులు చేయడం కూడా కష్టంగా అనిపించవచ్చు.ఆకలి తగ్గడం వ్యాధులకు సంకేతమానిరంతరం ఆకలి లేకపోవడం.. కొన్ని ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు. ముఖ్యంగా జీర్ణ సమస్యలు( గ్యాస్, ఆమ్లత్వం, ఉబ్బరం) థైరాయిడ్ సమస్యలు, రక్తహీనత (బలహీనత, అలసట) కాలేయం లేదా మూత్రపిండాల సమస్యలు, దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్లు, హార్మోన్ల అసమతుల్యత, ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు ఈ కారణాల వల్ల ఆకలి తగ్గిపోవచ్చు.ఆకలి తగ్గడం 2--3 వారాల కంటే ఎక్కువ కాలం కొనసాగితే, లేదా బరువు వేగంగా తగ్గితే, తరచుగా బలహీనంగా అనిపిస్తే, తిన్న తర్వాత వాంతులు వస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం అవసరం.

ఇది శరీరం ఇచ్చే హెచ్చరిక సంకేతం కావచ్చు.తీసుకోవాల్సిన జాగ్రత్తలు..సమయానికి ఆహారం తీసుకోవాలి.

ఎక్కువసేపు ఖాళీ కడుపుతో ఉండకూడదు.పండ్లు, కూరగాయలు, ప్రోటీన్ అధికంగా ఉన్న ఆహారం తీసుకోవాలి.

జంక్ ఫుడ్, వేయించిన పదార్థాలు తగ్గించాలి.రోజుకు తగినంత నీరు తాగాలి.బాగా నిద్రపోవాలి.

రోజూ తేలికపాటి వ్యాయామం లేదా వాకింగ్ చేయాలి.యోగా, ధ్యానం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవాలి.

ఆకలి తగ్గడం చిన్న సమస్యలా
అనిపించినప్పటికీ, ఇది కొన్ని ఆరోగ్య సమస్యలకు సంకేతం కావొచ్చు.
కాబట్టి దీన్ని నిర్లక్ష్యం చేయకుండా,
సరైన ఆహారం, జీవనశైలి పాటించడం
ద్వారా నియంత్రించుకోవాలి. అవసరమైతే వైద్యుడిని సంప్రదించడం ద్వారా
సమస్యను ముందుగానే గుర్తించి
నివారించవచ్చు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 1
బుధవారం,
ఫిబ్రవరి 18, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# మ్యాచ్‌లో రచ్చ తగ్గకముందే మరోసారి గొడవపడిన కుల్దీప్,




టీ20 ప్రపంచ కప్‌లో టీమిండియా మరోసారి పాకిస్థాన్‌ను ఓడించింది. ఫిబ్రవరి 15న కొలంబోలో జరిగిన మ్యాచ్‌లో, భారత్ పూర్తిగా ఏకపక్షంగా పాకిస్థాన్‌ను 61 పరుగుల తేడాతో ఓడించి సూపర్ 8లో చోటు సంపాదించింది. ఈ మ్యాచ్‌లో బలమైన ప్రదర్శన ఇచ్చిన ఇషాన్ కిషన్, జస్‌ప్రీత్ బుమ్రా చాలా మంది దృష్టిని ఆకర్షించారు. అయితే స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ కూడా వెలుగులోకి వచ్చాడు. హార్దిక్ పాండ్యా, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో జరిగిన ఘర్షణ కారణంగా ఇది జరిగింది. ఆ ఘర్షణ ఒక రోజు తర్వాత, సూర్య, కుల్దీప్ మళ్ళీ ఢీకొన్నారు. ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.ఆదివారం ప్రేమదాస స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు 18 ఓవర్లలో కేవలం 114 పరుగులకే పాకిస్థాన్‌ను ఆలౌట్ చేసింది. మ్యాచ్ తర్వాత, భారత ఆటగాళ్లందరూ విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంటుండగా ఓ సంఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. హార్దిక్ పాండ్యా కోపంగా కుల్దీప్ యాదవ్‌తో మాట్లాడుతుండగా కనిపించింది. నిరాశ చెందిన కుల్దీప్ ముందుకు వచ్చి సూర్యకుమార్ యాదవ్ దగ్గరికి వచ్చాడు. కానీ అతను సరిగ్గా కరచాలనం చేయలేదు. ఇది కెప్టెన్‌కు కోపం తెప్పించింది. అతను కుల్దీప్‌పై కూడా తన కోపాన్ని వెళ్లగక్కాడు.సూర్య, కుల్దీప్ మళ్ళీ గొడవ పడ్డారా..ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మిశ్రమ స్పందనలు వ్యక్తమయ్యాయి. జట్టు గెలిచినప్పటికీ ఇలాంటి ప్రవర్తన ఎందుకు జరిగిందని చాలా మంది నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. కానీ క్రికెట్ అభిమానులు ఈ వీడియో ఆధారంగా ఊహాగానాలు చేస్తుండగా, మరుసటి రోజే కుల్దీప్, సూర్య మళ్ళీ ఢీకొన్నప్పుడు టీమిండియాలోని మానసిక స్థితి స్పష్టమైంది.ఈసారి మాత్రం అది ప్రమాదవశాత్తు లేదా కోపంతో జరిగిన సంఘటన కాదు. ఇదొక సరదా చర్య. సూర్య తన సోషల్ మీడియా ఖాతాలో ఒక వీడియోను పోస్ట్ చేశాడు. మ్యాచ్ తర్వాత జరిగిన సంఘటనను తాను, కుల్దీప్ నటిస్తున్నట్లు చూపించాడు. ఈ వీడియో ద్వారా, సూర్య, కుల్దీప్ జట్టులో అంతా బాగానే ఉందని, మైదానంలో జరిగినదంతా వాగ్వాదాల ఫలితమేనని నిరూపించారు. అభిమానులు ఈ వీడియోను ఇష్టపడుతున్నారు.హార్దిక్, సూర్యలకు కోపం ఎందుకొచ్చింది?మ్యాచ్ తర్వాత జరిగిన సంఘటనను ఓసారి చూస్తే.. ఇదంతా పాకిస్తాన్ ఇన్నింగ్స్ 18వ ఓవర్‌లో జరిగింది. ఈ సమయానికి, పాకిస్తాన్ ఓటమి ఖాయమైంది. చివరి జోడీ క్రీజులో ఉన్నారు. హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో షాహీన్ అఫ్రిది హై షాట్ ఆడాడు. కానీ, కుల్దీప్ బౌండరీ వద్ద సులభమైన క్యాచ్ తీసుకోకుండా వదిలివేశాడు. బంతి బౌండరీ దాటింది. దీనిపై హార్దిక్ కోపంగా ఉన్నాడు. ఆ ఓవర్ చివరి బంతికి అతను పాకిస్తాన్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. కానీ, కుల్దీప్ చేసిన తప్పుపై హార్దిక్ ఇంకా కోపంగా కనిపించాడు. కాబట్టి అతను మైదానంలోనే ఈ విషయాన్ని పరిష్కరించుకోవడానికి కుల్దీప్‌పై తన కోపాన్ని చూపించాడన్నమాట.

## ఐపీఎల్ 2026కు ముందే కేకేఆర్‌కు రెండో షాక్

# గాయపడిన రూ.18 కోట్ల ప్లేయర్



ఐపీఎల్ 2026 (ఖ్రూా 2026) ప్రారంభానికి ఇంకా సుమారు నెలన్నర సమయం ఉంది. ప్రస్తుతం ఆటగాళ్లంతా టీ20 ప్రపంచకప్ 2026లో బిజీగా మారిపోయారు. ఈ క్రమంలో కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=) జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు కొనుగోలు చేసిన ఓ ప్లేయర్ గాయంతో మైదానం వీడాల్సి వచ్చింది. దీంతో కేకేఆర్ టీం ఆందోళనలో పడింది. శ్రీలంక ప్లేయర్ మతీష పతిరానా ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో గాయపడి మైదానం విడిచిపెట్టాల్సి వచ్చింది. ఈ గాయంతో శ్రీలంక జట్టు మాత్రమే కాకుండా ఐపీఎల్ ఫ్రాంచైజీ కేకేఆర్ కూడా తీవ్ర ఆందోళనకు గురవుతోందన్నమాట. ఈ ఊహించని సంఘటన ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ మూడో ఓవర్లో చోటుచేసుకుంది. ఓవర్లో నాలుగో బంతిని వేసిన వెంటనే పతిరానా ఎడమ కాలి హామ్‌స్ట్రింగ్‌ను పట్టుకుని నొప్పితో నేలపై పడిపోయాడు. వెంటనే జట్టు ఫిజియో మైదానంలోకి వచ్చి చికిత్స అందించాడు. కొంతసేపటి తర్వాత రిస్క్ తీసుకోవద్దని నిర్ణయించుకుని పతిరానాను మైదానం బయటకు తీసుకెళ్లారు.ఐపీఎల్ 2026కి ముందే పతిరానాకు గాయంతో కేకేఆర్ కి టెన్షన్..పతిరానాకు దీర్ఘకాలిక గాయం అయితే, కేకేఆర్ తమ రెండు ప్రధాన విదేశీ బౌలర్లను కోల్పోయినట్లే అవుతుంది. ఇప్పటికే భారత్, బంగ్లాదేశ్ మధ్య ఉన్న భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా ముస్తాఫిజూర్ రెహమాన్‌ను ఫ్రాంచైజీ విడుదల చేసింది. ఇప్పుడు పతిరానా గాయం కేకేఆర్ కు మరింత ఇబ్బందికరంగా మారనుంది.గాయాలకు లోనయ్యే అవకాశం ఎక్కువగా ఉన్న పతిరానా, శ్రీలంకకు టీ20 వరల్డ్ కప్ సూపర్-8 అర్హత కీలకమైన సమయంలో ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో కీలక పాత్ర పోషించాల్సి ఉంది. కానీ తన స్పెల్‌లో నాలుగు బంతులు మాత్రమే వేసిన వెంటనే గాయపడి బయటకు వెళ్లాల్సి వచ్చింది. ఇది శ్రీలంక జట్టుకు రెండో షాక్ తగిలింది. ఇప్పటికే స్టార్ ఆల్‌రౌండర్ వానిందు హసరంగా కూడా ఇదే హామ్‌స్ట్రింగ్ గాయంతో టోర్నమెంట్ నుంచి తప్పుకున్నాడు. పతిరానా దీర్ఘకాలం దూరమైతే కేకేఆర్ వద్ద విదేశీ పేసర్ ఎవరూ లేకపోవడం పెద్ద సమస్యగా మారుతుంది.కేకేఆర్ పై ఈ గాయం ప్రభావం ఎలా ఉంటుంది?కేకేఆర్ వద్ద భారత పేసర్లకు కొదవ లేదు. కానీ, విదేశీ బౌలర్ల విషయంలో ముస్తాఫిజూర్, పతిరానా మాత్రమే ప్రధాన ఎంపికలుగా ఉన్నారు. కాగితాల మీద చూస్తే ఈ ఇద్దరి చేరికతో కేకేఆర్ బౌలింగ్ బలంగా కనిపించింది. కానీ, వాస్తవ పరిస్థితి ఇప్పుడు భిన్నంగా మారింది.ముస్తాఫిజూర్‌ను ఇప్పటికే విడుదల చేయాల్సి రావడంతో, పతిరానానే కేకేఆర్ కు ఏకైక విదేశీ పేసర్‌గా మిగిలాడు. ఇప్పుడు అతడూ గాయపడటం వల్ల ఐపీఎల్ 2026 కోసం కేకేఆర్ ప్రణాళికలు పూర్తిగా తారుమారయ్యే ప్రమాదం ఉంది.శ్రీలంకకు కూడా పతిరానా భారీ నష్టమే?శ్రీలంక జట్టుకు మంచి స్పిన్ బౌలర్లు ఉన్నప్పటికీ, వేగంగా వికెట్లు పడగొట్టే పేసర్ మాత్రం కొరతగా ఉంది. ఈ టీ20 వరల్డ్ కప్‌లో ఆ బాధ్యత పతిరానాపైనే ఉంది. అతడు మధ్య ఓవర్లలో, డెత్ ఓవర్లలో కీలక వికెట్లు తీయగలడు. ప్రపంచంలోని ఉత్తమ డెత్ బౌలర్లలో ఒకడిగా పతిరానాకు పేరు ఉంది. ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో పతిరానా లేకపోవడం వెంటనే కనిపించింది. తొలి 10 ఓవర్లలో శ్రీలంక ఒక్క వికెట్ కూడా తీయలేకపోయింది. పతిరానా లేకపోవడంతో మిగతా బౌలర్లు ఆస్ట్రేలియా బ్యాటర్లకు సులభ లక్ష్యాలుగా మారారు.

# టీ20 వరల్డ్ కప్ 2026లోనే ది బెస్ట్ భయ్యో



ప్రస్తుతం జరుగుతున్న టీ20 ప్రపంచకప్ జోరుగా సాగుతోంది. ఎన్నో ఉత్కంఠ మ్యాచ్ లను ప్రేక్షకులు ఆస్వాదించారు. వీటితోపాటు కళ్లు చెదిరే క్యాచ్ లు, క్లాసికల్ ఇన్నింగ్స్, అద్భుతమైన ఫీల్డింగ్ ఇలా అన్ని విభాగాల్లో ఫ్యాన్స్ కు ఫుల్ పైసా వసూల్ అయ్యాయి. ఇలాంటి కోవకే శ్రీలంక, ఆస్ట్రేలియా మ్యాచ్ లోనూ చోటు చేసుకుంది. సోమవారం సాయంత్రం శ్రీలంక ఆటగాడు పథుమ్ నిస్సంక పట్టిన ఓ క్యాచ్ కూడా ఆకట్టుకుంది. ఈ క్యాచ్ కూడా 'టోర్నమెంట్ బెస్ట్ క్యాచ్'గా నిలిచేలా ఉంది. ఇన్నింగ్స్ ఆరంభంలో ఒక ఈజీ క్యాచ్‌ను వదిలేసిన నిస్సంక, అదే మ్యాచ్‌లో అద్భుతమైన క్యాచ్ పట్టుకుని ఆస్ట్రేలియా ఆటగాళ్లను షాక్ ఇచ్చాడు.టీ20 వరల్డ్ కప్ 2026లో 'క్యాచ్ ఆఫ్ ది టోర్నమెంట్'..?ఈ అద్భుత సంఘటన 17వ ఓవర్లో చోటు చేసుకుంది. శ్రీలంక బౌలర్ హేమంత్ ఆఫ్ స్టంప్ బయట ఫుల్ లెంగ్త్ బంతి వేయగా, గ్లెన్ మ్యాక్స్‌వెల్ రివర్స్ స్వీప్ ప్రయత్నం చేశాడు. బ్యాట్ స్వీట్ స్పాట్‌కు బంతి తగిలింది. అక్కడే బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో ఫీల్డింగ్ చేస్తున్న నిస్సంక ఎడమ వైపు గాల్లోకి పక్షిలా ఎగిరి, ఒంటి చేతితో కళ్లు చెదిరే క్యాచ్ తీసుకున్నాడు. ఒక్క క్షణం స్టేడియం మొత్తం ఆశ్చర్యపోయింది. ఇది టీ20 వరల్డ్ కప్ 2026లో బెస్ట్ క్యాచ్‌గా మారే ఛాన్స్ ఉందినిస్సంక సహజంగా కుడిచేతి ఫీల్డర్. కానీ, ఈ క్యాచ్ ని ఎడమ చేతితో పట్టుకోవడంతో మరింత ప్రత్యేకంగా నిలిచింది. పైగా బంతి వేగంగా రావడం, క్షణాల్లో నిర్ణయం తీసుకుని గాల్లోకి దూకడం.. దీంతో 'గ్రావిటీని సవాల్ చేసిన క్యాచ్'గా అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.ఈ వరల్డ్ కప్‌లో ఇప్పటికే బాబర్ ఆజం, షాహీన్ అఫ్రిది, షిమ్రోన్ హెట్‌మేయర్, బ్రియాన్ బెన్నెట్ లాంటి ఆటగాళ్లు అద్భుత క్యాచ్‌లు పట్టుకున్నారు. కానీ, నిస్సంక క్యాచ్ మాత్రం ప్రత్యేకంగా నిలిచింది. ప్రతిస్పందించడానికి అతనికి చాలా తక్కువ సమయం మాత్రమే లభించింది. అలాగే, తన బలహీనమైన చేతితో క్యాచ్ పట్టుకోవడం ఈ ప్రయత్నాన్ని మరింత గొప్పగా నిలిచేలా చేసింది. మ్యాక్స్‌వెల్ కొట్టిన బంతి వేగం, నిస్సంక గాల్లోకి ఎగిరిన తీరు.. ఇవన్నీ కలిపి దీన్ని టీ20 వరల్డ్ కప్ 2026లో బెస్ట్ క్యాచ్‌గా నిలిపాయి.

# పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి బ్యాడ్‌న్యూస్ బిగ్ షాక్ ఇవ్వబోతున్న కేంద్రం






ప్రైవేట్ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం బిగ్ షాక్ ఇవ్వనుందని తెలుస్తోంది. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్‌వో) ఖాతాదారులకు బ్యాడ్ న్యూస్ అందించనుంది. పీఎఫ్ బ్యాలెన్స్ మొత్తంపై కేంద్ర ప్రభుత్వం వార్షిక వడ్డీ రేటును అందిస్తూ ఉంటుంది. కానీ ఈ సారి వడ్డీ రేటులో కేంద్రం కొత పెట్టనుందని తెలుస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతం వడ్డీని ప్రకటించింది. కానీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇంకా ఎంత వడ్డీ ఇస్తామనేది ప్రకటించలేదు. త్వరలోనే ఈ వడ్డీ రేట్లను ప్రకటించనుండగా.. ఈ సారి తగ్గించనుందని సమాచారం. త్వరలో జరగనున్న ట్రస్టీల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే పీఎఫ్ అకౌంట్లు ఉన్నవారికి షాక్ అని చెప్పవచ్చు.ఎంత తగ్గించే అవకాశం ఉందంటే..?2025-26 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటు 8 నుంచి 8.20 శాతంగా ఉండనుందని తెలుస్తోంది. ప్రస్తుతం వడ్డీ రేటు 8.25 శాతంగా ఉండగా.. ఇందులో కొత విధించనున్నారని సమాచారం. ఈపీఎఫ్‌వోకు సంబంధించిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు వడ్డీ రేటును నిర్ణయిస్తూ ఉంటాయి. మార్చిలో ఈ ట్రస్టీల సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో వడ్డీ రేట్లను నిర్ణయించి కేంద్ర ఆర్థిక శాఖ ఆమోదానికి పంపుతారు. ఆర్థికశాఖ అనుమతి ఇచ్చిన అనంతరం ఈపీఎఫ్‌వో అధికారికంగా వడ్డీ రేట్ల గురించి ప్రకటన విడుదల చేస్తుంది.పీఎఫ్ వడ్డీ లెక్కింపు ఎలా..?నెలవారీ ప్రాతిపదికన ఈపీఎఫ్ వడ్డీను లెక్కిస్తారు. ప్రతీ ఆర్థిక సంవత్సరం చివరిలో వీటిని జమ చేస్తారు. ఉదాహరణకు వార్షిక వడ్డీ రేటు 8.25 శాతంగా ఉంటే.. నెలవారీ రేటు సుమారు 0.688 శాతంగా ఉంటుంది. ఉద్యోగి బేసిక్ శాలరీ, డీఏలో 12 శాతం ఈపీఎఫ్‌కు జమ చేస్తారు. యజమాని వాటా 12 శాతం ఉంటుంది. ఇది రెండు భాగాలుగా విభజించబడింది. ఇందులో 8.33 శాతం ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్ (ఱూూ)లో జమ చేస్తారు. ఇది నెలకు గరిష్టంగా రూ. 1,250 వరకు ఉంటుంది. ఇక మిగిలిన 3.67 శాతం ఈపీఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. ఇప్పుడు వడ్డీ తగ్గించడం వల్ల పీఎఫ్ సేవింగ్స్‌పై వచ్చే వడ్డీ గత ఏడాది కంటే తక్కువగా వస్తుంది.త్వరలో కొత్త యాప్అటు ఏప్రిల్‌లో ఈపీఎఫ్‌వో కొత్త యాప్ రానుంది. ఈ యాప్‌లో యూపీఐ ద్వారా మనీ విత్ డ్రా చేసుకునే సౌకర్యంతో పాటు పాస్ బుక్ డీటైల్స్ చేసుకోవచ్చు. ఇక క్లెయిమ్స్ చాలా వేగంగా పరిష్కారం అవుతాయి. అలాగే ఉద్యోగులు ఫిర్యాదు చేయడానికి ఆప్షన్ ఉంటుంది. వేగంగా ఫిర్యాదులు పరిష్కరించేలా చర్యలు చేపడతారు. ఈ యాప్‌లో పీఎఫ్ సేవలు అన్నీ ఒకేచోట అందుబాటులో ఉండనున్నియ.

# పాన్ కార్డు ఉన్నవారికి సూపర్ ఛాన్స్.




దేశంలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించాలంటే పాన్ కార్డు అనేది తప్పనిసరి అనే విషయం అందరికీ తెలిసిందే. ఈ డాక్యుమెంట్ లేకపోతే ఎలాంటి ఆర్థిక సర్వీసులు పొందలేము. బ్యాంక్ అకౌంట్ పొందటం దగ్గర నుంచి ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైలింగ్ వరకు ప్రతీ పనికి ఇది అవసరమే. దీంతో పాన్ కార్డులోని వివరాలు సరిగ్గా ఉంచుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ తప్పుగా ఉంటే సులువుగా మార్చుకోవచ్చు. పాన్ కార్డు సెంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లోనే వివరాలను మార్చుకునే అవకాశాన్ని కల్పిస్తోంది ఆదాయపు పన్ను శాఖ. ఈ డిజిటల్ సేవల ద్వారా మీరు పేరు, డేట్ ఆఫ్ బర్త్, ఫొటో, డిజిటల్ సిగ్నేచర్, తండ్రి పేరు లాంటి వివరాలు అన్నీ మార్చుకోవచ్చు. అలాగే ఈ-పాన్ పీడీఎఫ్ ఫైల్‌ను సెకన్లలోనే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇప్పుడు ఫొటో, డిజిటల్ సంతకాన్ని ఎలా మార్చుకోవాలో ఒకసారి చూద్దాం.ఫొటోను మార్చుకోవడం ఎలా అంటే..?-చీూఱూ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి -ఛేంజెస్ లేదా కరెక్షన్ ఇన్ ఎగ్జిటింగ్ పాన్ డేటా అనే ఆప్షన్‌పై క్లిక్ చేయండి -అప్లికేషన్ టైప్‌లో అనే కేటగిరిని ఎంచుకోండి -మీ పేరు, డేట్ ఆఫ్ బర్త్, ఈమెయిల్ ఐడీ, మొబైల్ నెంబర్, పాన్ నెంబర్ ఎంటర్ చేయండి -ఫారంను సబ్మిట్ చేయండి -ఈ-పైన్ ప్రాసెస్ ద్వారా స్కాన్డ్ కాపీస్ సబ్మిట్ చేయడం లేదా ఫిజికల్ డాక్యుమెంట్స్ అనే ఆప్షన్‌ను ఎంచుకోండి -ఐడెంటిటీ ప్రూఫ్, అడ్రస్ ప్రూఫ్, డేట్ ఆఫ్ బర్త్, పాన్ కాపీ, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, స్కాన్డ్ సిగ్నేచర్ అప్‌లోడ్ చేయండి -యూపీఐ, క్రెడిట్, బెడిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్ ద్వారా పేమెంట్ చేసి అక్నాలెడ్జ్‌మెంట్ కాపీని డౌన్లోడ్ చేసి పెట్టుకోండి.డిజిటల్ సిగ్నేచర్ అప్డేట్ చేసుకోవడమెలా..?-ఎన్ఎస్‌డీఎల్ పోర్టల్‌కు వెళ్లండి -చేంజెస్ లేదా కరెక్షన్ ఇన్ ఎగ్జిటింగ్ పాన్ డేటా ఆప్షన్‌పై క్లిక్ చేయండి -పేరు, డేట్ ఆఫ్ బర్త్, ఈమెయిల్ ఐడీ, మొబైల్ నెంబర్, పాన్ నెంబర్ ఎంటర్ చేయండి -ఈ-సైన్ ప్రాసెస్ ఆప్షన్‌ను ఎంచుకోండి ఆధార్‌తో పాటు మిగతా వివరాలు నమోదు చేయండి -సిగ్నేచర్ మిస్‌మ్యాచ్ బాక్స్‌పై క్లిక్ చేయండి -తల్లిదండ్రుల వివరాలు నమోదు చేయండి -ఐడెంటిటి ప్రూఫ్, అడ్రస్ ప్రూఫ్, డేట్ ఆఫ్ బర్త్, పాన్ కార్డ్ కాపీతో పాటు కొత్త సిగ్నేచర్ కాపీని అప్‌లోడ్ చేయండి -డిజిటల్ విధానంలో పేమెంట్ చేసి ప్రొసీడ్ అవ్వండి -అక్నాలెడ్జ్‌మెంట్ స్లిప్‌ను అప్ లోడ్ చేయండి

# బంగారం కొనుగోలు చేయాలనుకుంటున్నారా.



భారతీయ సంస్కృతిలో బంగారం, వెండిలకు ఉన్న ప్రాముఖ్యత అపారం. నిరంతరం పెరుగుతూ సామాన్యులకు దూరమైన ఆభరణాల ధరలు, ఇటీవల భారీగా తగ్గాయి. బంగారం ధర రూ.1,100, వెండి ధర రూ.10,000 తగ్గడం కొనుగోలుదారులకు గొప్ప శుభవార్త. ప్రస్తుతం ఆభరణాలు కొనేందుకు లేదా పెట్టుబడి పెట్టేందుకు ఇది మంచి అవకాశంగా నిపుణులు భావిస్తున్నారు.భారతీయ సంస్కృతిలో బంగారానికి ప్రత్యేక స్థానం ఉంది. వివాహాల సమయంలో అయితే బంగారానికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. అందువల్ల ప్రతి సంతోషకరమైన క్షణంలో ప్రతి ఒక్కరూ బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు. భారతీయ సంస్కృతిలో బంగారానికి ప్రత్యేక స్థానం ఉంది. వివాహాల సమయంలో అయితే బంగారానికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. అందువల్ల ప్రతి సంతోషకరమైన క్షణంలో ప్రతి ఒక్కరూ బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు.కానీ గత కొన్ని రోజులుగా నిరంతరం పెరుగుతున్న బంగారం ధర అందరికీ అందుబాటులో లేకుండా పోయింది. అయితే తాజాగా బంగారం ధర తగ్గింది. బంగారం కొనాలనుకుంటున్న వారికి ఇది మంచి సమయంగా చెప్పొచ్చు.కానీ గత కొన్ని రోజులుగా నిరంతరం పెరుగుతున్న బంగారం ధర అందరికీ అందుబాటులో లేకుండా పోయింది. అయితే తాజాగా బంగారం ధర తగ్గింది. బంగారం కొనాలనుకుంటున్న వారికి ఇది కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు.కానీ గత కొన్ని రోజులుగా మంచి సమయంగా చెప్పొచ్చు.గత సంవత్సరం నుండి బంగారం, వెండి ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గతంలో వేల రూపాయలు ఖరీదు చేసే బంగారం ఇప్పుడు లక్షల రూపాయలకు అమ్ముడవుతోంది. అయితే ఇప్పుడు బంగారం ధరలు ఎంత తగ్గాయో తెలుసుకుందాం.. నుండి బంగారం, వెండి ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గతంలో వేల రూపాయలు ఖరీదు చేసే బంగారం ఇప్పుడు లక్షల రూపాయలకు అమ్ముడవుతోంది. అయితే ఇప్పుడు బంగారం ధరలు ఎంత తగ్గాయో తెలుసుకుందాం..మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. బంగారం ధర రూ.1,100 తగ్గగా.. వెండి ధర రూ.10,000 వరకు తగ్గింది. మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. బంగారం ధర రూ. 1,100 తగ్గగా.. వెండి ధర రూ.10,000 వరకు తగ్గింది.ఈ తగ్గుదలతో బంగారం, వెండి ధరలు సామాన్యులకు కాస్త అందుబాటులోకి వచ్చినట్లు భావించాలి. బంగారం ధరలు జీఎస్టీతో సహా రూ.1 లక్ష 59 వేల 135కి చేరుకున్నాయి. వెండి ధరలు జీఎస్టీతో సహా రూ.2 లక్షల 52 వేల 350కి చేరుకున్నాయి.ఈ తగ్గుదలతో బంగారం, వెండి ధరలు సామాన్యులకు కాస్త అందుబాటులోకి వచ్చినట్లు భావించాలి. బంగారం ధరలు జీఎస్టీతో సహా రూ.1 లక్ష 59 వేల 135కి చేరుకున్నాయి. వెండి ధరలు జీఎస్టీతో సహా రూ.2 లక్షల 52 వేల 350కి చేరుకున్నాయి.



# ఎర్ర చీరలో దోర జామ పండులా

అందాల ముద్దుగుమ్మ కీర్తి సురేశ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తాజాగా ఈ బ్యూటీ ఎరుపు రంగు చీరలో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగవైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా చూసెయ్యండి.మలయాళి ముద్దుగుమ్మ కీర్తి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ చిన్నది తన అంద చందాలతోనే ప్రతి ఒక్కరినీ కట్టి పడేస్తుంది. ముఖ్యంగా ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అవ్వాల్సిదే. ఏ పాత్రలోనైనా ఇట్టే ఒదిగిపోతూ, తన నటనతో మంచి గుర్తింపు సంపాదించుకుంది.మలయాళి ముద్దుగుమ్మ కీర్తి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ చిన్నది తన అంద చందాలతోనే ప్రతి ఒక్కరినీ కట్టి పడేస్తుంది. ముఖ్యంగా ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అవ్వాల్సిదే. ఏ పాత్రలోనైనా ఇట్టే ఒదిగిపోతూ, తన నటనతో మంచి గుర్తింపు సంపాదించుకుందినేను శైలజ మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టి మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా ఆఫర్స్ వచ్చాయి. ముఖ్యంగా మహానటి సినిమాలో నటించి ఓవర్ ట్రైమ్ స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటింది. ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు.నేను శైలజ మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టి మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా ఆఫర్స్ వచ్చాయి. ముఖ్యంగా మహానటి సినిమాలో నటించి ఓవర్ ట్రైమ్ స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటింది. ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు.ఇక ఈ మూవీ తర్వాత వరసగా అవకాశాలు అందుకొని, టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటింది. అంతే కాకుండా తెలుగులో స్టార్ హీరోల సరసన నటించి, మెప్పించింది. ఇక ఈ మధ్య ఈ ముద్దుగుమ్మ తన చిన్ననాటి స్నేహితుడిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. దీని తర్వాత ఈ అమ్మడు గ్లామర్ మరింత పెంచింది.ఇక ఈ మూవీ తర్వాత వరసగా అవకాశాలు అందుకొని, టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటింది. అంతే కాకుండా తెలుగులో స్టార్ హీరోల సరసన నటించి, మెప్పించింది. ఇక ఈ మధ్య ఈ ముద్దుగుమ్మ తన చిన్ననాటి స్నేహితుడిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. దీని తర్వాత ఈ అమ్మడు గ్లామర్ మరింత పెంచింది.తెలుగులో అవకాశాలు తగ్గినా, బాలీవుడ్ వైపు వెళ్లి అక్కడ వరసగా సినిమాలు చేస్తూ, మంచి గుర్తింపు తెచ్చుకుంటుంది. వరుణ్ ధావన్‌తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ, ఉప్పు కప్పురంబు మూవీ తో అమెజాన్ ప్రైమ్‌లో టాప్ రేంజ్‌లో కొనసాగుతుంది.తెలుగులో అవకాశాలు తగ్గినా, బాలీవుడ్ వైపు వెళ్లి అక్కడ వరసగా సినిమాలు చేస్తూ, మంచి గుర్తింపు తెచ్చుకుంటుంది. వరుణ్ ధావన్‌తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ, ఉప్పు కప్పురంబు మూవీ తో అమెజాన్ ప్రైమ్‌లో టాప్ రేంజ్‌లో కొనసాగుతుంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది. తాజాగా రెడ్ కలర్ చీరలో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. ఈ ఫొటోస్ నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది. తాజాగా రెడ్ కలర్ చీరలో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. ఈ ఫొటోస్ నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి.

# మహేష్ బాబును రెండుసార్లు రిజెక్ట్ చేసిన స్టార్ హీరోయిన్



సూపర్ స్టార్ మహేష్ బాబు అనేక మంది స్టార్ హీరోయిన్లతో కలిసి నటించినప్పటికీ, ఒక స్టార్ హీరోయిన్ మాత్రం ఆయనతో నటించేందుకు నో చెప్పేసింది. దీంతో సిల్వర్ స్క్రీన్‌పై ఒక అరుదైన జోడి మిస్ అయ్యింది. మహేష్ బాబుకు రెండు సార్లు నో చెప్పిన ఆ నటి ఎవరో కాదు, దివంగత నటి సౌందర్య. మహానటి సావిత్రి లాంటి నటనతో ఒకప్పుడు ఫ్యాన్స్‌ను అలరించింది సౌందర్య. గ్లామర్ అంటే ఎక్స్‌పోజింగ్ కాదని.. అందంగా ఉంటే సరిపోతుందని చెప్పి.. తనకంటూ మంచి ఫ్యాన్ బేస్ పెంచుకుంది ఈమె.మహేష్ బాబు హీరోగా రూపొందిన యువరాజ్ సినిమా కోసం మొదట సౌందర్యను హీరోయిన్‌గా ఎంపిక చేశారట. ఆ సమయంలో నిర్వహించిన ఫోటో షూట్‌లో, మహేష్ బాబు సౌందర్య పక్కన చిన్నగా, తమ్ముడిలా కనిపించాడట. ఈ కారణంతో సౌందర్య ఆ సినిమాలో నటించడానికి నిరాకరించింది. ఆ తర్వాత సిమ్రాన్ ఆ పాత్రలో నటించింది. ఇలాంటి అనుభవమే మరోసారి ఎదురైంది. గుణశేఖర్ దర్శకత్వంలో వచ్చిన అర్జున్ సినిమాకు కూడా ఇదే జరిగింది. ఈ చిత్రంలో మహేష్ బాబు జోడిగా శ్రియ నటించగా, ఆయనకు అక్క పాత్రలో కీర్తి రెడ్డి కనిపించారు. అయితే, ఈ అక్క పాత్ర కోసం ముందుగా సౌందర్యను సంప్రదించారట. మహేష్ బాబుకు అక్కగా చేయనని సౌందర్య ఆ పాత్రకు కూడా నో చెప్పినట్టు టాక్. ఈ విధంగా సౌందర్య రెండు సార్లు మహేష్ బాబుతో కలిసి నటించే అవకాశాలకు నో చెప్పేశారు. మొత్తంగా, ఈ అరుదైన కాంబినేషన్ సిల్వర్ స్క్రీన్‌పై సెట్ కాకుండానే పోయింది. ఇక అర్జున్ సినిమా విడుదలైన ఏడాదిలోనే సౌందర్య ఒక ప్రమాదంలో కన్నుమూశారు. ఇది మహేష్ బాబు అభిమానులకు ఒక తీరని కోరికగానే మిగిలిపోయింది.



# క్యూట్ క్యూట్ ఫొటోలతో మతిపోగొడుతున్న కృతి శెట్టి

ఉప్పెన సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ అయ్యింది అందాల భామ కృతిశెట్టి. తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకుంది. అలాగే తన నటనతో అందంతో ప్రేక్షకులను కవ్వించింది ఈ చిన్నది. ఆ తర్వాత వరుసగా ఆఫర్స్ అందుకుంది. ఉప్పెన సినిమా తర్వాత కృతిశెట్టి శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు చిత్రాలతో హిట్స్ అందుకుంది. దాంతో టాలీవుడ్ లో లక్కీ హీరోయిన్ గా మారిపోయింది ఈ చిన్నది. కానీ ఆ తర్వాత ఈ బ్యూటీ నటించిన సినిమాలన్నీ అట్టర్ ప్లాప్ అయ్యాయి.ఉప్పెన సినిమా తర్వాత కృతిశెట్టి శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు చిత్రాలతో హిట్స్ అందుకుంది. దాంతో టాలీవుడ్ లో లక్కీ హీరోయిన్ గా మారిపోయింది ఈ చిన్నది. కానీ ఆ తర్వాత ఈ బ్యూటీ నటించిన సినిమాలన్నీ అట్టర్ ప్లాప్ అయ్యాయి.దీంతో తెలుగులో ఆమెకు అవకాశాలు తగ్గిపోయాయి. ప్రస్తుతం తమిళంలో అవకాశాలు అందుకుంటుంది. ఈ ముద్దుగుమ్మ 2003 సెప్టెంబరు 21న కర్ణాటకలోని మంగళూరులో జన్మించింది, ముంబైలో పెరిగింది. ఆమె తండ్రి కృష్ణ శెట్టి వ్యాపారవేత్త, తల్లి నీతి శెట్టి ఫ్యాషన్ డిజైనర్దీంతో తెలుగులో ఆమెకు అవకాశాలు తగ్గిపోయాయి. ప్రస్తుతం తమిళంలో అవకాశాలు అందుకుంటుంది. ఈ ముద్దుగుమ్మ 2003 సెప్టెంబరు 21న కర్ణాటకలోని మంగళూరులో జన్మించింది, ముంబైలో పెరిగింది. ఆమె తండ్రి కృష్ణ శెట్టి వ్యాపారవేత్త, తల్లి నీతి శెట్టి ఫ్యాషన్ డిజైనర్.చిన్నతనం కృతి శెట్టి ఐడియా, షాపర్స్ స్టాప్, పార్లే, లైఫ్‌బాయ్ వంటి పలు బ్రాండ్‌ల వాణిజ్య ప్రకటనల్లో నటించింది. ఇక ఈ ముద్దుగుమ్మ తన కెరీర్ ను చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. కృతి 2019లో హిందీ చిత్రం సూపర్ 30లో చిన్న పాత్రతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది.చిన్నతనం కృతి శెట్టి ఐడియా, షాపర్స్ స్టాప్, పార్లే, లైఫ్‌బాయ్ వంటి పలు బ్రాండ్‌ల వాణిజ్య ప్రకటనల్లో నటించింది. ఇక ఈ ముద్దుగుమ్మ తన కెరీర్ ను చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. కృతి 2019లో హిందీ చిత్రం సూపర్ 30లో చిన్న పాత్రతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది.సోషల్ మీడియాలో ఈ బ్యూటీ షేర్ చేసే ఫోటోలకు నెట్టింట మంచి క్రేజ్ ఉంది. ఆమె ఫోటోలకు నెటిజన్స్ ఫిదా



# ఆ అందం వెనుక ఆవేదన తెలిస్తే కన్నీళ్లు ఆగవు


ముఖ్యంగా సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ అంటే ఇలాగే ఉండాలి అనే కొన్ని రూల్స్ తనను మానసికంగా చాలా ఇబ్బంది పెట్టాయని ఆమె చెబుతోంది. అందరూ తనను పొగుడుతున్నా.. తనలో మాత్రం 'నేను వీళ్లందరి కంటే తక్కువ' అనే భావన ఉండేదట. ఆ స్టార్ హీరోయిన్ మరెవరో కాదు.. మనందరి ఫేవరెట్ మృణాల్ ఠాకూర్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పర్సనల్ స్ట్రగుల్స్ గురించి పలు విషయాలు పంచుకుంది మృణాల్. సినిమా రంగంలో హీరోయిన్ అంటే ఒక నిర్దిష్టమైన ఆకృతిలో ఉండాలి, ఇలాగే కనిపించాలి అనే అలిఖిత నిబంధనలు ఉంటాయని మృణాల్ అభిప్రాయపడింది. "నేను హీరోయిన్ మెటీరియల్ కానేమో, లీడింగ్ లేడీగా ఉండటానికి నాకు తగిన అర్హతలు లేవేమో అని ఒకప్పుడు చాలా బాధపడ్డాను. మన చుట్టూ ఉన్న ప్రపంచం అందానికి ఒకే రకమైన డెఫినిషన్ ఇస్తుంది. ఆ చట్రంలో మనం ఇమడలేకపోతే మన మీద మనకే వ్యక్తం చేసింది. తనను తాను ఇతరులతో పోల్చుకోవడం వల్ల తనలోని ఆత్మవిశ్వాసం పూర్తిగా దెబ్బతిన్న రోజులను ఆమె గుర్తు చేసుకుంది.తెర వెనుక అసలు కథ.చాలామంది నటులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నా.. బయటకు మాత్రం ఎంతో కాన్ఫిడెంట్‌గా నటిస్తారని మృణాల్ చెప్పింది. "స్క్రీన్ మీద లేదా పబ్లిక్ ఈవెంట్లలో మేము ఎంతో ధైర్యంగా కనిపిస్తాం. కానీ ప్రైవేట్ లైఫ్ లో మాత్రం ఎన్నో ఇన్ సెక్యూరిటీస్ తో పోరాడుతుంటాం. చాలామంది నటులు తమ లోపల ఉన్న భయాలను బయటపెట్టరు" అని ఆమె పేర్కొంది.ఒక వ్యక్తి ఎంత సక్సెస్ లో ఉన్నా సరే, తన రూపం గురించి ఇతరులు ఏమనుకుంటారో అనే భయం వారిని వెంటాడుతూనే ఉంటుందని మృణాల్ స్పష్టం చేసింది. ఈ కాలంలో సోషల్ మీడియా వల్ల అందం మీద ఒత్తిడి మరింత పెరిగిందని మృణాల్ అభిప్రాయపడింది. ప్రతి ఒక్కరూ ఒకరి రూపాన్ని విశ్లేషించడం, కామెంట్లు చేయడం వల్ల 'పర్ఫెక్ట్' గా కనిపించాలనే తపన భారంగా మారుతోందని ఆమె చెప్పింది.ఆన్‌లైన్‌లో వచ్చే పోలికలు, విమర్శలు మనిషిలో ఉన్న సెల్ఫ్ డౌట్‌ను ఇంకా పెంచుతాయని మృణాల్? హెచ్చరించింది. ముఖ్యంగా యువత సోషల్ మీడియాలో చూసే అవాస్తవ అందాల వాటిని అందుకోవాలని ఒత్తిడికి గురికావద్దని మృణాల్ సూచించింది. మృణాల్ ఠాకూర్ మాటలు వింటుంటే.. సక్సెస్ లో ఉన్న వ్యక్తులు కూడా తమ జీవితంలో ఎన్నో మానసిక సంఘర్షణలను ఎదుర్కొంటారని అర్థమవుతుంది. అందం అనేది బాహ్య రూపంలో లేదు, అది మన మనసులో ఉండే ఆత్మవిశ్వాసంలో ఉందని మృణాల్ నిరూపించింది. తన బలహీనతలను ధైర్యంగా ఒప్పుకోవడం వల్లే మృణాల్? ఈరోజు ఇంతటి ఉన్నత స్థానంలో నిలబడింది.

# చేతికి కట్టు.ఏం జరిగిందో చెప్పిన మెగాస్టార్ చిరంజీవి



అల్లు అరవింద్ తనయుడు అల్లు శిరీష్ వివాహం సందర్భంగా మొదటి శుభలేఖను మెగాస్టార్ చిరంజీవికి అందించారు. అల్లు అరవింద్ దంపతులు, అల్లు శిరీష్ స్వయంగా చిరు ఇంటికి వెళ్లి నూతన వస్త్రాలతో పాటు వివాహ ఆహ్వాన పత్రికను అందించి పెళ్లికి ఆహ్వానించారు.ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరలయ్యాయి. చాలా రోజుల తర్వాత అల్లు, మెగా ఫ్యామిలీలు ఒకేసారి కనిపించంతో అభిమానులు హ్యాపీగా ఫీలయ్యారు. ఇదే సమయంలో చిరంజీవి చేతికి కట్టు ఉండటం గమనించి అభిమానులు ఆందోళన చెందారు. ఆయనకు ఏమైందంటూ ఆరా తీయడం మొదలు పెట్టారు. అంతకు ముందు ఐ అండ్ బ్లడ్ బ్యాంక్ ను సందర్శించినప్పుడు కూడా చేతికి కట్టుతో కనిపించారు మెగాస్టార్. నొప్పిని భరిస్తూనే ఎంతో ఓపికగా తన అభిమానులతో కలిసి సరదాగా ఫొటోలు, వీడియోలు దిగారు. దీంతో మెగాభిమానులు టెన్షన్ పడ్డారు. ఈ క్రమంలో చిరంజీవి స్వయంగా తన ఆరోగ్య పరిస్థితిని వివరిస్తూ పోస్ట్ పెట్టారు."చేతికి పట్టీ ఉండటం గమనించి పలువురు శ్రేయోభిలాషులు నా ఆరోగ్యం గురించి ఆరా తీశారు. నా భుజానికి చిన్న కీ-హోల్ సర్జరీ జరిగింది. ప్రస్తుతం నేను బాగానే కోలుకుంటున్నా. ఇప్పటికే నా రొటీన్ లైఫ్ కు తిరిగి వస్తున్నాను. ఈ విషయంలో ఆర్థోస్కోపీ సర్జన్ డాక్టర్ నితిన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. సర్జరీ విషయంలో తీసుకున్న జాగ్రత్తలు, ఆయన నైపుణ్యంతో ఆ ప్రక్రియ అంతా సజావుగా, సౌకర్యవంతంగా సాగింది. నా పట్ల మీరు చూపిస్తున్న ప్రేమ, అభిమానం, అందిస్తున్న దీవెనలకు మనసు ఎంతో సంతోషంగా ఉంది' అని చిరంజీవి రాసుకొచ్చారు.

# ఫంకీ' సినిమాకు మిక్స్‌డ్ టాక్



లైలా తర్వాత ఏడాది పాటు గ్యాప్ తీసుకున్నాడు విశ్వక్ సేన్. ఫంకీ సినిమా కోసం అన్నీ తానై వ్యవహరించాడు. ప్రమోషన్లలోనూ చురుగ్గా పాల్గొన్నాడు. అందుకు తగ్గట్టుగానే ఈ మూవీ టీజర్, ట్రైలర్ ఆడియెన్స్ ను బాగానే ఆకట్టుకున్నాయి. దీంతో ఫంకీ మూవీకి రిలీజ్ కు ముందే పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది. అయితే ప్రేమికుల దినోత్సవం కానుకగా ఫిబ్రవరి 13న రిలీజైన ఫంకీ సినిమాకు మిక్స్ డ్ టాక్ వచ్చింది. అనుదీప్ వన్ లైనర్స్ పంచులు బాగానే పేలినా జాతి రత్నాలు రేంజ్ లో మరీ సినిమా లేదని నెగెటివ్ కామెంట్స్ వినిపించాయి. ఈ సినిమాకు వస్తోన్నటాక్, రివ్యూల గురించి నాగ వంశి స్పందిస్తూ 'నేనేమీ సాగర సంగమం సినిమా చేశానని చెప్పలేదు మేము చేసింది కామెడీ సినిమా' అని చెప్పడం గమనార్హం. ఇదిలా ఉంటే ఫంకీ సినిమా రిజల్ట్ నేపథ్యంలో ఈ మూవీకి సంబంధించి ఒక ఆసక్తికర వార్త సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతుంది. అదేంటంటే..నిజానికి ఈ సినిమాకి విశ్వక్ సేన్ మొదటి ఎంపిక కాదట .ముందుగా డైరెక్టర్ అనుదీప్ ఈ సినిమా కథతో పాన్ ఇండియ హీరో తేజ సజ్జను కలిసారట. అయితే అప్పటికే మిరాయ్ సినిమాతో బిజీగా ఉండడం, ఇతరత్రా కారణాలతో తేజ ఈ కథను చేయలేనని చెప్పాడట. దీంతో ఈ కథ విశ్వక్ సేన్ వద్దకు వెళ్లిందని సమాచారం. అనుదీప్ కథ విన్న విశ్వక్ వెంటనే ఒకే చెప్పడంతో ఫంకీ సినిమా పట్టాలెక్కిందట. ఈ విషయం తెలుసుకున్న అభిమానులు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. హనుమాన్, మిరాయ్ లతో పాన్ ఇండియా హీరోగా మారిపోయిన తేజ సజ్జ ఈ సినిమాని రిజెక్ట్ చేసి సేఫ్ అయ్యాడని కామెంట్స్ చేస్తున్నారు.

**Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567**